ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 24, సెప్టెంబర్ 2026 16 పేజీలు



వివరాలు లోపలి పేజీల్లో...

# గంగమ్మ ఒడికి.. గణపయ్య

నిమజ్జన ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు

సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

భక్తిశ్రద్ధలతో గణేష్ శోభయాత్ర

సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు

వినాయక చవితి నవరాత్రులు ముగిశాయి. బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనం ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించారు. వాహనాలపై వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామ, పట్టణ వీధుల గుండా శోభయాత్ర చేపట్టారు. శోభాయ మానంగా నిర్వహించిన శోభాయాత్రలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు జరిగింది. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు నిరంతర నిఘా ఉంచి పర్యవేక్షణ చేశారు. ఉదయం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగాయి. గణనాధులను గంగ ఒడికి చర్చి తమ భక్తిపారవశాన్ని చాటుకున్నారు. ఈసారి డీజే లను పెట్టకుండా నియంత్రించారు. డీజే లు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొనడంతో డీజే లు పెట్టేందుకు సాహసం చేయలేదు. ఈసారి ఆశించిన వర్షాలు కురవకపోవడంతో చెరువుల్లో, రిజర్వాయర్లలో ఆశించిన నీరు లేదు. దీంతో నిమజ్జనం చేయడానికి కొంత మేరకు ఇబ్బంది కలిగింది.



## నవమికి ముందే రామయ్య ఆలయ పనులు

భద్రాద్రి ఆలయానికి అభివృద్ధి జోరు

రామయ్య సన్నిధిలో పనుల పరుగులు

మూడు రోజులకు ఓ లిఫ్ట్ పూర్తి చేయాలి

రాతి పనులు వేగవంతం చేయండి

మంత్రి పొంగులేటి

భద్రాచలం, ప్రభాతవార్త :



2వ పేజీలో...

## వరద ఉధృతికి కుప్పకూలిన బ్రిడ్జి

ములకలపల్లిలో బీభత్సం

పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారిపై రాకపోకలు బంద్

సమాచారం ఇచ్చినా స్పందించని అధికారులు!

ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాల మళ్లింపు

ములకలపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



2లో...

# గోదారికి వరద హెచ్చరిక



రానున్న రెండు రోజులు చాలా కీలకమంటున్న అధికారులు

ఫైల్ ఫోటో...

2లో...

## భద్రాద్రికి మళ్ళీ నీళ్ళ గండం

ఆర్ణబ్ తుఫాను కారణంగా 19లక్షల క్యుసెక్కుల అంచనా

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలంటూ సూచనలు

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధం

ఇప్పటికే మండల అధికారులకు సమాచారం

ఉత్తర తెలంగాణాకు రెడ్ ఎలర్ట్

20 సెంటీమీటర్ల వర్షపాతం దాటే అవకాశం

భద్రాచలం/ప్రభాతవార్త : భద్రాచలానికి మళ్ళీ వరద పోటెత్తనున్నట్లు అధికారిక సమాచారం అందింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఆర్ణబ్ తుఫాన్ కారణంగా తెలంగాణా ఉత్తర జిల్లాలైన ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల్, నిర్మల్ తదితర గోదావరీ నదీ పరివాహక ప్రాంతాల్లో రానున్న రెండుమూడు రోజుల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు నమోదవుతాయని విశాఖ వాతావరణ కేంద్రం హెచ్చరించిన క్రమంలో యంత్రాంగం అప్రమత్తమైంది. మరో 24 గంటల్లో విశాఖ ఒరిస్సాలోని గోపాల్‌పూర్ ల మధ్యన కళింగపట్టణానికి సమీపంలో తుఫాను తీరం దాటుతుంది. ఇది చత్తీస్‌గడ్ మీదుగా ప్రయాణించి., తెలంగాణాలోని పైన పేర్కొన్న ప్రాంతాలపై విరుచుకుపడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.

అత్యధికంగా 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదవవచ్చని.,ఇదంతా గోదావరి నది క్యాచ్‌మెంట్ ఏరియా కాబట్టి.,ఎడమవైపు ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి, శబరి..,అలానే కుడివైపున ప్రవార, మంజీరా, మానేరు, కిన్నెరసాని ల నుంచి అత్యధికంగా గోదావరి లోకి రానున్న రెండు మూడు రోజుల్లో 19లక్షల క్యుసెక్కుల వరద వచ్చిచేరే పరిస్థితి ఉన్నట్లు నిపుణులు అంచనా వేసి.,ఆమేరకు ముందస్తు హెచ్చరికలు జారీచేయడం గమనార్హం. కేంద్రజలవనరుల సంఘం కూడా దీన్ని ధృవీకరించింది.



ఫైల్ ఫోటో...

ఈనెల 26న రెండవ, మర్నాడు 27న మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు సమాచారం ఉన్నది.

## దంచికొట్టిన వాన

భద్రాద్రిలో ఎడతెరిపిలేని వాన..

ఈదురుగాలులకు నేలకొరిగిన భారీ వృక్షాలు

లోతట్టు ప్రాంతాలు జలమయం..

రాకపోకలకు అంతరాయం..

స్తంభించిన జనజీవనం

కొత్తగూడెం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:
తీవ్ర వాయుగుండం ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బుధవారం వర్షం దంచికొట్టింది. తెల్లవారుజామున ప్రారంభమైన వర్షం రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురవడంతో జనజీవనం స్తంభించింది. వర్షానికి తోడు బలమైన ఈదురుగాలులు వీయడంతో పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్లపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆకాశం నల్లటి మేఘాలతో కమ్ముకోవడం, ఒక్కసారిగా బలమైన గాలులు వీయడం, భారీ వర్షం కురవడంతో పలుచోట్ల భయానక వాతావరణం నెలకొంది. లోతట్టు ప్రాంతాల్లోకి పెద్దఎత్తున వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

2లో...

## నేను బతికే ఉన్నా మహాప్రభో..!

ఫేక్ సర్టిఫికెట్లతో పక్కా మ్యుటేషన్..

అధికారుల సంతకాలూ ఫోర్జరీ?

డెత్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల పేరుతో అక్రమ రిజిస్ట్రేషన్

ఫేక్ సర్టిఫికెట్లను సృష్టించిన వెనుక ఉన్న వెండి(చందమామ, హరి ఓం హర) బాబులు ఎవరో..?

న్యాయం చేయాలంటున్న బాధితుడు బొల్లం రాములు

ఇల్లందు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:
బ్రతికుండగానే చంపేశారు.. ఆస్తిని మాత్రం వేరే వారి పేరున మార్చేశారు! తాను జీవించి ఉన్నప్పటికీ మరణించినట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం కూడా ఫేక్‌గా తయారు చేసి తన ఆస్తిని అక్రమంగా బదలాయించారని



2లో...

# నవమికి ముందే రామయ్య ఆలయ పనులు

**భద్రాద్రి ఆలయానికి అభివృద్ధి జోరు**
**రామయ్య సన్నిధిలో పనుల పరుగులు**
**మూడు రోజులకు ఓ లిఫ్ట్ పూర్తి చేయాలి**
**రాతి పనులు వేగవంతం చేయండి**
**పుష్కరాల నాటికి పనులు పూర్తి చేయాలి**
**భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా పనుల్లో వేగం పెంచాలి : మంత్రి పొంగులేటి**

భద్రాచలం, ప్రభాతవార్త : భక్తకోటికి కొంగుబంగారమైన భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధి పనులను శ్రీరామనవమికి ముందే పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి.. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. ఉత్తర ద్వారం వద్ద దమ్మక్క విగ్రహం ప్రాంతం నుంచి పరిశీలన ప్రారంభించి నిర్మాణ పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆలయ పనులపై సమీక్ష నిర్వహించారు. లిఫ్టులు, స్లాబ్‌లు, రాతి పనులు, రహదారులు, నిర్మాణ సామగ్రి తదితర అంశాలపై పనుల వారీగా పురోగతిని సమీక్షించారు. ప్రతి మూడు రోజులకు ఒక లిఫ్ట్ పనిని పూర్తిచేసేలా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రాతి పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి రోజువారీ లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. పనులకు అవసరమైన మానవ వనరులు, యంత్ర పరికరాలు, నిర్మాణ సామగ్రిని ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. స్లాబ్ పనులు పూర్తయ్యేలోగా తదుపరి దశ పనులను సమాంతరంగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణంలో నాణ్యతతో పాటు శాస్త్రోక్తతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని సూచించారు. శ్రీరామనవమి, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రివర్స్ ప్లానింగ్‌తో పనులను పూర్తిచేయాలని తెలిపారు. ఆలయ పరిసర రహదారుల అభివృద్ధికి సుమారు రూ.25 కోట్ల ప్రతిపాదనను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రామభక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా భద్రాద్రి ఆలయ వైభవం మరింత ఇనుమడించేలా పనులు సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## వరద ఉధృతికి కుప్పకూలిన బ్రిడ్జి..

**ములకలపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ములకలపల్లి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రాజుపేట గ్రామ శివారులోని పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారిపై ఉన్న బ్రిడ్జి బుధవారం వరద ఉధృతికి ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగు ఉధృతిని తట్టుకోలేక బ్రిడ్జి నేలమట్టమైనట్లు స్థానికులు తెలిపారు. బ్రిడ్జి కూలిన సమయంలో వాహనాలు, ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదానికి సంబంధించిన సమాచారాన్ని వాట్సాప్ ద్వారా అధికారులకు చేరవేసినప్పటికీ, వార్త రాసే సమయానికి ఒక్క అధికారి కూడా సంఘటనా స్థలానికి చేరుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు.

బ్రిడ్జి కూలిపోవడంతో రహదారిపై వాహనాలు నిలిచిపోగా, స్థానిక యువకులు, గ్రామస్తులు స్పందించి వాహనాలను కంపగూడెం క్రాస్‌రోడ్డు నుంచి కంపగూడెం, గొల్లగూడెం మీదుగా ప్రత్యామ్నాయ మార్గంలో మళ్లించారు. బ్రిడ్జి పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని స్థానికులు సూచించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రత్యామ్నాయ రాకపోకలకు శాశ్వత ఏర్పాట్లు చేయడంతో పాటు బ్రిడ్జి పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నేను బతికే ఉన్నా మహాప్రభో..!

**మొదటి పేజీ తరువాయి..**

ఇల్లందుకు చెందిన బొల్లం రాములు ఆరోపిస్తున్నారు. తనకు తెలియకుండానే తప్పుడు ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు మున్సిపాలిటీలో మ్యుటేషన్ కూడా పూర్తిచేశారని ఆయన వాపోతున్నారు.

**ఫేక్ సర్టిఫికెట్లతో... పక్కా మ్యుటేషన్ చేశారు**

బొల్లం రాములు ఆరోపణల ప్రకారం.. ముందుగా తనను మృతుడిగా చూపిస్తూ డెత్ సర్టిఫికెట్ సృష్టించినట్లు తెలుస్తోంది. అనంతరం తన కుటుంబ సభ్యుల వివరాలతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను కూడా తయారు చేసి, వాటి ఆధారంగా ఆస్తిపై హక్కులు బదలాయించే ప్రక్రియ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత ధ్రువపత్రాలు నిజమైనవేనా? వాటిని ఎవరు జారీ చేశారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని బాధితుడు కోరుతున్నారు.

**డెత్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్ అన్నీ ఫేక్**

తాను ప్రస్తుతం జీవించి ఉన్నానని, అలాంటప్పుడు తన పేరుతో డెత్ సర్టిఫికెట్ ఎలా జారీ అయిందని రాములు ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లో పేర్కొన్న వివరాలపైనా ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అసలు పత్రాల పరిశీలనతో పాటు సంబంధిత రికార్డులను బయటకు తీసి పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన చెబుతున్నారు.


Greater Hyderabad Municipal Corporation
DEATH CERTIFICATE

**అధికారుల సంతకాలు సైతం ఫోర్జరీ?**

ఈ వ్యవహారంలో మరింత సంచలనంగా మారిన అంశం అధికారుల సంతకాలేనని బాధితుడు పేర్కొంటున్నారు. తనకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల్లో ఉన్న సంతకాలు, ముద్రలు, ఇతర వివరాలపై అనుమానాలు ఉన్నాయని, అవి నిజమైనవో కాదో అధికారులు సాంకేతికంగా పరిశీలించాలని కోరుతున్నారు. ఒకవేళ సంతకాలు ఫోర్జరీ అని తేలితే, ఈ వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారనే దానిపైదర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంటుంది.

**తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా రిజిస్ట్రేషన్**

నకిలీ ధ్రువపత్రాలను ఆధారంగా చేసుకుని తన ఆస్తిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు రాములు ఆరోపిస్తున్నారు. అనంతరం సంబంధిత రికార్డుల్లో మ్యుటేషన్ కూడా పూర్తిచేయడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వ్యక్తి జీవించి ఉండగానే అతడిని మృతుడిగా చూపించి ఆస్తి బదలాయింపు జరిగితే, ఈ ప్రక్రియలో ఏయే దశల్లో లోపాలు జరిగాయన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

ఫేక్ సర్టిఫికెట్లను సృష్టించిన వెండి (చందమామ, హరోం హర) బాబులు ఎవరో..?

తనకు తెలియకుండా డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఎలా వచ్చాయి? వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఎలా పూర్తయ్యాయి? ఈ ప్రక్రియలో ఎవరి ప్రమేయం ఉంది? అనే ప్రశ్నలు ప్రస్తుతం తలెత్తుతున్నాయని రాములు పేర్కొన్నారు. నకిలీ పత్రాలు ఎక్కడ తయారయ్యాయి.. ఎవరు దరఖాస్తు చేశారు.. వాటిని ఏ ఆధారాలతో జారీ చేశారు.. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో వాటిని ఎలా ఆమోదించారు.. అన్న అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

**న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితుడు బొల్లం రాములు**

తాను బ్రతికే ఉన్నప్పటికీ రికార్డుల్లో మృతుడిగా చూపించి తన ఆస్తిని ఇతరుల పేరున మార్చే ప్రయత్నం జరిగిందని ఆరోపి స్తున్న బొల్లం రాములు.. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. నకిలీ ధ్రువపత్రాలు, సంతకాల నిజానిజాలు తేల్చి, అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్, మ్యుటేషన్‌ను పరిశీలించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## దంచికొట్టిన వాన

**మొదటి పేజీ తరువాయి..**

ప్రధాన రహదారులు, కాలనీలు, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో సాధారణ రాకపోకలు దెబ్బతిన్నాయి. జిల్లాలోని బూర్గంపాడు మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం భారీగా గాలి వీయడంతో ఇంటి పైకప్పు రేకులు, బోర్డులు, హోర్డింగ్లు, భారీ వృక్షాలు నేలకొరిగాయి.

**రైతులకు ఊరట**

ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో ఆందోళనలో ఉన్న రైతులకు ప్రస్తుత వర్షాలు కొంత ఊరటనిచ్చాయి. పంటలకు అవసరమైన సమయంలో వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి కారణంగా పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో రైతుల్లో మరోవైపు ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.

**రెండు రోజులపాటు విద్యాసంస్థలకు సెలవులు**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా రెండు రోజులపాటు పాఠశాలలు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించింది. వర్షాలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కురిసిన వర్షంతో జిల్లా వ్యాప్తంగా రహదారులు, జనావాసాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితులు మారిపోయాయి. భారీ వర్షం, ఈదురుగాలులతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది.

## గోదారికి వరద హెచ్చరిక

**మొదటి పేజీ తరువాయి..**

భద్రాచలం వద్ద ప్రస్తుతం గోదావరి 14.3 అడుగులు ఉండగా మరో రెండు రోజుల్లో ఇది గరిష్ఠంగా 62 అడుగులకు చేరే ప్రమాదముందని అంచనాలు విడుదల చేశారు. దీనివల్ల లోతట్టు ప్రాంతాలు జలమయమవుతాయి. భద్రాచలం చుట్టుపక్కలంతా బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోవచ్చు. ఇప్పటికే తుఫాను ప్రభావంతో బూర్గంపాడు తదితర పరిసర మండలాలు అతలాకుతలమవుతున్నాయి. పత్తి ఇత్యాది పంటలకు రాబోయేది గడ్డుకాలమేనని రైతాంగం ఆందోళన పడుతున్నది.

## ఖమ్మంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం

**భక్తులు, ఉత్సవ కమిటీల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు విజయవంతం.**
**పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య**
**నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, పోలీసుల నిరంతర పర్యవేక్షణ**
**భక్తుల భద్రతకు పటిష్ట ఏర్పాట్లతో ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలు.**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం, పోలీస్ శాఖకు సహకరించిన భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సమన్వయం, ఉత్సవ కమిటీల సహకారం, వివిధ శాఖల అధికారుల భాగస్వా మ్యంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావు గా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.

బుధవారం స్థానిక ముస్తఫానగర్ చౌరస్తా వద్ద గణేష్ నిమజ్జన శోభాయాత్రను పోలీస్ కమిషనర్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రుల ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా, సురక్షి తంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

నిమజ్జనం కోసం ప్రత్యేక ఘాట్ సిద్ధం చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, అవసరమైన మౌళిక సదుపాయాలు, భద్రతా చర్యలు, ప్రజలకు మార్గనిర్దేశం చేసే ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు వివరించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికా రులు చురుగ్గా పాల్గొంటూ తమ సహకారం అందించారని అన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధ లతో నిర్వహిస్తూ, పోలీస్ శాఖ సూచనలను పాటించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునే వరకు అవసరమైన భద్రతా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొ న్నారు. రాత్రంతా, నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు పరిస్థితులను పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు.

అనంతరం ధంసలాపురం చెరువు వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు, శోభాయాత్ర నిర్వహణ, భద్రతా చర్యలను వారు స్వయంగా పర్యవేక్షి ంచి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రెసిడెంట్ వినోద్ లహోటి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ కె. జయపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, ట్రెజరర్ ఎం. శ్రీహరి, సెక్రటరీ దోవలె సాయికిరణ్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం మేజర్ రైతులకు త్వరలో నీరు అందిస్తాం

### తల్లాడ రైతులకు మంత్రి తుమ్మల హామీ

తల్లాడ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



తల్లాడ మండలంలోని సిరిపురం మేజర్ రైతులను త్వరలోనే సాగునీరు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు బుధవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో రైతులు తుమ్మల స్వగ్రామం గండుగుల పల్లి వెళ్లి సిరిపురం మేజర్ లో 11000 ఎకరాల ఆయకట్టు భూమి ఉండగా వరి పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొం దని సిరిపురం మేజర్ లో పనులు జరుగుతున్నాయని అవి పూర్తయినాటికీ పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంద నీ వీరారెడ్డి తుమ్మల దృష్టికి తీసుకెళ్లగా రైతులు అధైర్య పడవద్దని పనులు పూర్తికాగానే సాగునీరు అందించి పంటలు కాపాడుతామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ ఉప సర్పంచ్ మర్సకట్ల బాబురావు పాల్గొన్నారు

## అన్నారుగూడెంలో లారీ బోల్తా..

తల్లాడ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



మండలం లోని అన్నారుగూడెం ప్రధాన రహదారిలో బుధవారం తెల్లవారుజామున లారీ బోల్తా పడింది. ఏన్కూర్ నుండి తల్లాడ వైపు వెళుతున్న లారీ అన్నారుగూడెం గ్రామం వద్ద వేరే వాహనాన్ని తప్పించబోయి సైడ్ కు వెళ్లడంతో ఒక్కసారిగా బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ కు ఎటువంటి గాయాలు కాలేదు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లుయింది. భద్రాచలం నుండి పేపర్ లోడ్ తో వస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

## అన్నారుగూడెంలో కొండచిలువ హతం..

తల్లాడ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఓ కొండచిలువను గ్రామస్తులు హతం చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న మల్లిడి చలమయ్య మామిడితోటలో సంచరిస్తూ రాత్రివేళల్లో ఇళ్లల్లోకి వస్తున్న కొండచిలువును గుర్తించిన స్థానికవాసులు దానిని హతం చేశారు. సుమారు 8 అడుగులు పొడవుతోపాటు, తల సన్నగా, మిగతా భాగాలు చాలా లావుగా, బలంగా ఉన్నాయి. మామిడితోట, ఎస్సీ కాలనీ పక్కపక్కనే ఉండటంతో విషపురుగులు, పాములు వ్యాప్తి చెందుతున్నాయి. అంతేకాకుండా ఇళ్లల్లో పెంచుకునే కోళ్లను సైతం మింగేస్తున్నాయి. సుమారు 30 కేజీల బరువు ఉంటుందని స్థానికులు ఇస్నపల్లి నాగేశ్వరరావు తెలిపారు. కొండచిలువను చూసేందుకు కాలనీవాసులు భారీగా వచ్చి అప్రమత్తంగా ఉండాలని చర్చించుకున్నారు.

## దయానందును సన్మానించిన సర్పంచ్ గుర్రం

తల్లాడ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



మండల పరిధిలోని పినపాక గ్రామంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం కోసం విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానందును పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు సన్మానించారు ఆలయం ఆవరణలో అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం సర్పంచ్ సన్మానించారు

## అక్రమ టేకు కలపై టాస్క్‌ఫోర్స్ కొరడా



దమ్మపేట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:

విలువైన టేకు చెట్లను అనుమతులు లేకుండా నరికివేయడం, చట్టబద్ధమైన పత్రాలు లేకుండా కలపను కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం వంటి అక్రమాలకు అటవీ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచదని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు స్పష్టం చేశారు. మండలంలోని అంకంపాలెం బీట్‌లో అనుమతులు లేకుండా టేకు కలపను అక్రమంగా నిల్వ చేసినట్లు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎఫఆరఓ టాస్క్‌ఫోర్స్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దమ్మపేట రేంజ్ అధికారులు, బీట్, సెక్షన్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు.

ఈ క్రమంలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలపను గుర్తించి సుమారు రూ.7.05 లక్షల విలువైన అటవీ సంపదను స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా నరికిన చెట్ల నుంచి వచ్చిన కలపను కొనుగోలు చేసినా, నిల్వ ఉంచినా అది చట్టబద్ధమైన కలపగా మారదని అధికారులు స్పష్టం చేశారు. అటవీ శాఖ అనుమతులు, చట్టబద్ధమైన పత్రాలు లేకుండా అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా రవాణా చేయడం వర్తించే అటవీ చట్టాలు, నిబంధనల ప్రకారం చర్యలకు దారితీస్తుందని తెలిపారు. కలప కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ దాని మూలం, అనుమతులు, రవాణా పత్రాలు, చట్టబద్ధతను తప్పనిసరిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో అధికారులు లోకనాదం, ప్రసాద లింగం, రాములు, శ్రీను, పార్వతి, కాంతారావు, రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సీనియర్ నేత గురువయ్య మృతి

కారేపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పేరుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిక్కుల గురవయ్య బుధవారం మృతి చెందగా సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురవయ్య పార్థీవ దేహానికి కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. .ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు పద్మావతి, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వర రావు, గణపారపు లక్ష్మీ నారాయణ, సముద్రాల వీరన్న, కేలోతు శ్రీను, నల్లమోతు కోటేశ్వర రావు, సజ్జ నాగేశ్వర రావు, కేలోతు బాలు, బానోతు వీరభద్రం, మంగు భాను, బండారి నాగేశ్వర రావు, మధ్యాహ్నపు సుధాకర్ తదితరులు పాల్గొని చిక్కుల గురవయ్య ఘన నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్ఐ కె. వెంకన్న మృతి

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



జిల్లాలోని కొత్తగూడెం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కె. వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గణేష్ నిమజ్జన బందోబస్తు విధుల నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన ఆయన.. విధులు ముగించుకుని బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తమకు కేటాయించిన రూమ్‌కు వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర గాయాలపాలైన వెంకన్నను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా.. పరిస్థితి విషమించడంతో బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. విధి నిర్వహణలో ఉండగానే ప్రమాదానికి గురై మృతి చెందిన ఎస్ఐ వెంకన్న మృతిపట్ల జిల్లా ఎస్పీతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

# కాంగ్రెస్ చుట్టూ తల్లాడ వ్యాపారులు





### దయానంద్ మంత్రి పొంగులేటితో పోటీలు పడి ఫోటోలు

### పొంగులేటి కార్యక్రమం ఏర్పాటు చేసింది ఎవరో

తల్లాడ ప్రభాతవార్త

భూమి తన చుట్టూ తాను తిరిగినట్లు తల్లాడ మండల ఆర్యవైశ్య వ్యాపారులు గత మూడు రోజుల నుండి ఉన్నట్టుండికాంగ్రెస్ చుట్టూ తిరుగుతున్నారు వారికి కాంగ్రెస్ నాయకులు పై వల్ల మాలిన ప్రేమ పుట్టుకొచ్చిందా జరుగుతున్న పరిణామాలపై గత్యంత రం లేక ఇలా వ్యవహరిస్తున్నారా అనే ప్రశ్నలకు అనేక సందేహాలు వస్తున్నాయి రెండు రోజుల క్రితం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్ట దయానందును గణేష్ నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఆహ్వానించి మండపంలోనే సన్మానం చేశారు ఒక మాటలో చెప్పాలంటే వ్యాపారులందరూ దయానందు మాకు ఎప్పటినుండో పరిచయమని ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోల కోసం పోటీపడ్డ సంఘటన మరవకముందే మంగళవారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించి స్వాగతం పలికి పూజలు చేయించారు అంతవరకు బాగానే ఉండగా కళ్యాణ మండపం నిర్మాణంపై వ్యాపారులని ఆరా తీస్తూ నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం రాజకీయ నాయకులు పొంగులేటితో ఫోటోలు దిగుతుండగా వ్యాపారులు మేము సపరేట్గా ఫోటో దిగుతామని పోటీపడి మంత్రిని సన్మానించి ఫోటోలు దిగారు విచిత్రం ఏమిటంటే గత కొన్ని సంవత్సరాల నుండి జవ్వాజి సుబ్బారావు కొడుక్కి పెత్తనం ఇచ్చి ఇంటి వద్దనే ఎవరికి కనపడకుండా విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన మంత్రిపై అభిమానంతో మండపం వద్ద ప్రత్యక్షం కావడం చర్చనీయాంశంగా మారింది దీనికి తోడు అతని సోదరుడు నరసింహారావు వారి తనయులు పెద్ద నగేష్ చిన్న నగేష్ లు వారసత్వంగా నాయకత్వ లక్షణాలు చేస్తున్నారు వీరికి అను మోలు సర్వేశ్వరరావు దారా విష్ణు మోహన్ రావు వేంశెట్టి నాగన్న పసుమర్తి భద్రయ్య లు సహకారం అందించారు ఇది ఇలా ఉండగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నంబూరి మోహన్ రావు అంటి ముట్టనట్లుగా ఉన్నట్లు కనిపించింది అతని సమీప బంధువులు చనిపోవడం వల్ల ఈ కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు తెలిసింది ఏది ఏమైనా అవకాశవాద రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉన్న తల్లాడ మండలంలో వ్యాపారాలు చేసే వ్యాపారులు కూడా గాలివాటం లా వ్యవహరిస్తున్నా ర న డం లో సందేహం లేదు




# ప్రకృతి ప్రకోపం.. ఈదురుగాలులకు అతలాకుతలం

## మండల వ్యాప్తంగా నేలరాలిన చెట్లు

## విద్యుత్ స్తంభాలు, పగిలిన రేకులు

బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:

ప్రకృతి ఒక్కసారిగా తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించింది. బుధవారం వీచిన బలమైన ఈదురుగాలులు మండల వ్యాప్తంగా పలు గ్రామాల తో పాటు మొరంపల్లి బంజర్ గ్రామంతో పాటు వేపలగడ్డ ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. క్షణాల్లోనే గాలుల వేగం పెరగడంతో భారీ వృక్షాలు నేలకొరిగి, విద్యుత్ స్తంభాలు విరిగిపడి, విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు ఇళ్లపై, రహదారులపై పడటంతో ఆస్తినష్టం సంభవించింది. విద్యుత్ తీగలు తెగిపడటంతో



స్థానికుల్లో భయాందోళన నెలకొంది. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారులపై చెట్లు అడ్డంగా పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ప్రకృతి వైపరీత్యం కారణంగా సంభవించిన నష్టంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా ఇళ్లపై చెట్లు పడటంతో బాధిత కుటుంబాలు నష్టాన్ని చవిచూశాయి. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం సంభవించక పోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అప్రమత్తతే రక్షఈదురుగాలులు, భారీ వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించడం, విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించడం, నష్టాన్ని అంచనా వేసి బాధితులకు సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పిఆర్‌టియుటిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 23)




దుమ్ముగూడెం మండలం సీతారాంపురం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో పి ఆర్ టి యు టీఎస్ దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం మండల శాఖ అధ్యక్షుడు డి. శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం జరిగింది ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పూనం నరసయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సమావేశంలో దుమ్ముగూడెం మండల శాఖ అధ్యక్షుడుగా బోళ్ల మల్లికార్జునరావు ప్రధాన కార్యదర్శిగా ఎం. సత్య దాస్ అసోసియేట్ అధ్యక్షులుగా ఆర్ నాగరాజు మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా కే .పుష్పశ్రీ, ఉపాధ్యక్షుడుగా పి శంకరయ్య రాజేష్ మహిళా ఉపాధ్యక్షులుగా జె .జ్యోతి డి సౌజన్య కార్యదర్శులుగా ఎల్ శివ జే దిలీప్ కుమార్ మహిళా కార్యదర్శులుగా ఎస్ అనురాధ పి ధరణి మండల గౌరవ అధ్యక్షులుగా ఎన్ మధుసూదన్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కారంపూడి దశంబాబు ధనికొండ శ్రీనివాసరావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి బి మోహన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బి భాస్కర్ దుమ్ము గూడెం మండలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వైభవంగా సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి కళ్యాణం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 23)




వినాయక చవితి పర్వదినం సందర్భంగా దుమ్ముగూడెం హెడ్ లాక్స్ వద్ద కొలువైయున్న విఘ్నేశ్వర దేవాలయంలో బుధవారం సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించి విగ్నేశ్వర స్వామి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రాల నడుమ శాస్త్రో యుక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది భక్తులు దేవాలయం వద్దకు చేరుకొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు నీటిపారుదల శాఖ అధికారులు దుమ్ముగూడెం వర్క్ షాప్ గ్రామ యువత సహకారంతో కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు దేవాలయం కు వచ్చిన భక్తులకు అన్నదానాన్ని నిర్వహించారు సాయంత్రం స్వామివారిని ఊరేగింపుగా పురవీధి సేవను నిర్వహించారు అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని భానసంచాలు దప్పు వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు వేదపండితుడు కృష్ణమూర్తి శర్మ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతో పచ్చదనం.. ప్రతిజ్ఞతో పరిశుభ్రత ..

### ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దుతాం:

### సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

ములకలపల్లి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



'స్వచ్ఛ హి సేవా-2026'లో భాగంగా మూకమామిడి గ్రామపంచాయతీలో బుధవారం స్వచ్ఛతా హరిత దినాన్ని నిర్వహించారు. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి  పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షి ంచాలని విద్యార్థులకు సూచించారు.గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు గుగులోత్ భద్రూ నాయక్, ఉపాధ్యాయులు, పారిశుధ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్పై మేడ ప్రసాద్



బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గణేష్ ఉత్సవ కమిటీలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని బూర్గంపహాడ్ ఎస్పై మేడ ప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్ష సూచన దృష్ట్యా గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపులను వీలైనంత త్వరగా ముగించుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో ప్రధాన రహదారులపై వాహనదారులు, భక్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. విద్యుత్ వైర్ల విషయంలో ఎవరూ సొంత నిర్ణయాలు తీసుకోవద్దని, తప్పనిసరిగా విద్యుత్ శాఖ అధికారుల సహకారం తీసుకోవాలని తెలిపారు. వాగులు, వంకలు, గోదావరి నది, చెరువులు, కుంటలు, కాలువల వద్దకు ఎవరూ వెళ్లరాదని హెచ్చరించారు. పోలీస్ శాఖకు, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులకు ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించి, గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షి తంగా ముగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాగ్రత్త భద్రత… సురక్షి తమైన ఉత్సవాలు మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## ప్రజావాణికి 16 దరఖాస్తులు

### క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరించాలి

### కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి 16 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను పరిశీలించిన మేయర్.. సమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ కమిషనర్ కే. సుజాత కూడా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత విభాగాల అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిరి ఆర్. విజయ, మున్సిపల్ మేనేజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి, రెవెన్యూ అధికారి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వర్షంలోనూ వినాయక దర్శనానికి మంత్రి పొంగులేటి

### పాల్వంచలో పలు గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు..

### 18 ఏళ్లుగా ఉత్సవాల నిర్వహణపై చావాకు అభినందనలు

పాల్వంచ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు పాల్వంచలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలిసి వినాయకుడిని దర్శించుకుని ఉత్సవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో గణేష్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ చావా శ్రీనివాసరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక మండపాన్ని మంత్రి పొంగులేటి సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా నవరాత్రి మహోత్సవాలను నిరంతరాయంగా నిర్వహించడం అభినందనీయమని మంత్రి పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. భక్తి, సామాజిక ఐక్యతకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. అనంతరం శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నిమజ్జన ఊరేగింపును సొసైటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు పూజలు నిర్వహించి ప్రారంభించారు. భారీగా తరలివచ్చిన మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో, భక్తి గీతాలతో స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తుల జయజయధ్వానాలతో పాల్వంచ వీధులు మార్మోగాయి. వర్షం కురుస్తున్నప్పటికీ ఉత్సవాల్లో భక్తుల సందడి ఏమాత్రం తగ్గకపోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్, ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి

**బందోబస్తు భద్రతపై సిపి ప్రత్యేక కార్యచరణ**

**అవాంఛనీయ ఘటనలు చోటు**

**చేసుకోకుండా నిరంతరం అప్రమత్తత**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షి తంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించేలా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రత్యేక కార్యచరణ రూపొందించి అధికారులకు,సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.నిమజ్జనం సందర్భంగా పోలీస్ సిబ్బంది విధివిధానాలపై యంయంఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ కీలక సూచనలు చేశారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్, జనసమ్మర్థం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్‌లో సమయానికి హాజరై విధులు చేపట్టాలన్నారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, సున్నిత ప్రాంతాలు, నిమజ్జన కేంద్రాల



వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విగ్రహాల ఊరేగింపులు నిర్దేశిత మార్గాల్లోనే సాగేలా చూడాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలన్నారు.నిమజ్జన వాహనాలపై అధిక సంఖ్యలో వ్యక్తులు ఎక్కకుండా, ప్రమాదకరంగా ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనే వారిపై, డీజేలు, అధిక శబ్దం, రెచ్చగొట్టే నినాదాలు, బాణసంచా వంటి అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.నిమజ్జన కేంద్రాల వద్ద బారికేడింగ్, లైటింగ్, రక్షణ సిబ్బంది ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయో పరిశీలించాలని అధికారులకు సూచించారు. నీటిలోకి ఎవరూ ప్రమాదకరంగా వెళ్లకుండా నిరంతరం పర్యవేక్షి ంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే రెస్క్యూ/మెడికల్ సిబ్బందితో సమన్వయం చేయాలన్నారు. సిబ్బంది ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట మార్గనిర్దేశం చేస్తూ ప్రజల్లో విశ్వాసం పెరిగేలా విధులు నిర్వహించాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకుంటే ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, విజయకుమార్, ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 23:( ప్రభాతవార్త)

సెప్టెంబర్ 27న కొండా లక్ష ్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష ్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు సెప్టెంబర్ 27న ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసి అభివృద్ధి అధికారిణి జ్యోతి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**బీసీ జిల్లా అభివృద్ధి అధికారిణి జ్యోతి**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 23: (ప్రభాతవార్త)

సెప్టెంబర్ 26 న వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలు సెప్టెంబర్ 26న ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పిడిఎస్‌యు జిల్లా కమిటీకి 23 మంది రాజీనామా

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:



మాస్‌లైన్ పార్టీకి అనుబంధంగా పనిచేస్తున్న పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీలోని 23 మంది నాయకులు తమ బాధ్యతలకు, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ సభ్యత్వానికి సామూహికంగా రాజీనామా చేసినట్లు పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ..వంగూరి వెంకటేష్ ప్రకటించారు. జిల్లా, నగర, డివిజన్ స్థాయిల్లో బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు బుధవారం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని వెల్లడించారు .పి డి ఎస్ యు నాయకత్వంలో సరైన మార్గదర్శకత్వం, సమన్వయం లేకపోవడంతో పాటు కార్యకర్తల పట్ల అప్రజాస్వామిక వైఖరి కొనసాగుతోందని వారు ఆరోపించారు. సంస్థాగత నిర్ణయాల్లో జిల్లా కమిటీ సభ్యుల అభిప్రా యాలు, కార్యకర్తల భిన్నాభిప్రాయాలు, సమగ్ర చర్చలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం సంస్థాగత అభివృద్ధి, ఉద్యమ విస్తరణ కంటే వ్యక్తిగత ధోరణులు, గ్రూపు రాజకీయాలు, అంతర్గత విభేదాలకు ప్రాధాన్యత పెరిగిందని వారు ఆరోపించారు. పి డి ఎస్ యు జిల్లా కమిటీ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా పై కమిటీ స్థాయి నిర్ణయాలను "మెజారిటీ నిర్ణయం" పేరుతో అమలు చేయడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.రాజీనామా చేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్, సహాయ కార్యదర్శులు సాదిక్ పాషా, యశ్వంత్, ఉపాధ్యక్షులు శశికిరణ్, వినయ్, జిల్లా కమిటీ సభ్యులు శిలార్ పాషా, హరిచంద్ర ప్రసాద్, సందీప్, సురే ష్, నవీన్, అన్వేష్, కార్తీక్, వెంకటేష్, నిఖిల్, వెంకటేష్ వేల్పుల, విష్ణు, నిఖిల్, అశోక్, మహేష్, అశోక్, ఈశ్వర్, అసిఫ్ ఉన్నట్లు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో న్యూ విజన్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించిన న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ తెలిపారు.సెప్టెంబర్ 22న హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ భవన్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో న్యూ విజన్ విద్యార్థులు ప్రదర్శించిన "ది లాస్ట్ క్రై ఆఫ్ ది ఓషన్" సైన్స్ డ్రామా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.సముద్ర కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను ఇతివృత్తంగా తీసుకుని విద్యార్థులు చక్కటి సందేశాన్ని అందించారు. జిల్లాస్థాయిలో 38 పాఠశాలల మధ్య జరిగిన పోటీల్లో న్యూ విజన్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.డ్రామాలో ఆర్. అక్షయ శ్రీ (10వ తరగతి), తన్వీర్, ఎం.డి. హిఫ్జా, ఝాన్సీ, సి.హెచ్. విదీప్ (8వ తరగతి), క్షేత్ర, సి.హెచ్. తన్వి (7వ తరగతి), అమ్మార్ (6వ తరగతి) నటులుగా పాల్గొన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు జి. ఉష, డి. సబిత, భవాని, జనార్ధన్, స్రవంతి, సునీత గైడ్ టీచర్లుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్ మాట్లాడుతూ, జిల్లాస్థాయిలో 38 పాఠశాలల మధ్య ప్రథమ స్థానాన్ని సాధించి, రాష్ట్ర స్థాయిలోనూ తృతీయ బహుమతి పొందడం పాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షి ంచారు పాఠశాల చైర్మన్ సి.హెచ్.జీకే ప్రసాద్, డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్, ప్రిన్సిపాల్ ఎం.డి. అబాద్ అలీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఘనంగా 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

**ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం నిర్వహణ**

ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 23(ప్రభాత వార్త )

11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో, యునాని వైద్యశాలల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు బి.పి, షుగర్, కీళ్ల నొప్పులు, వాత రోగాలు తదితర ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరానికి దాదాపు 436 మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు పాల్గొని మాట్లాడుతూ...ప్రజలు ఆయుర్వేద వైద్యంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ 'యోగా'ను దైనందిన జీవితంలో ఒక ముఖ్య భాగం చేసుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యులు డా. కె. పద్మావతి (సీనియర్ మెడికల్ ఆఫీసర్ !! నోడల్ ఆఫీసర్), డా. వై. ఉపేందర్ (సీనియర్ మెడికల్ ఆఫీసర్ !! డిప్యూటీ నోడల్ ఆఫీసర్), డా. బి. సుధాకర్ (మెడికల్ ఆఫీసర్ !! డిప్యూటీ నోడల్ ఆఫీసర్), డి.పి.ఎం. బాబూనాయక్ గార్లతో పాటు ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది మరియు యోగా ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే మాజీ కౌన్సిలర్ జోగుపర్తి ప్రభాకర్ రావు గారు కూడా పాల్గొని తమ సందేశాన్ని అందించారు.



# వరద పరిస్థితులపై పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 23: (ప్రభాతవార్త)

అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి ంచేందుకు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు, కాలువలు తదితర ప్రాంతాల్లో నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలు, నీట మునిగిన ప్రాంతాలు తదితర ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



ప్రజలకు వరదలకు సంబంధించిన ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. కంట్రోల్ రూమ్‌కు అందిన సమాచారంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్: 1077, కంట్రోల్ రూమ్ సెల్ నంబర్: 9063211298 ప్రజలు ఈ నంబర్లను వినియోగించుకొని వరద పరిస్థితులు, అత్యవసర సమస్యలపై సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# ఎండీ రజాక్‌కు మంత్రి పొంగులేటి ముందస్తు శుభాకాంక్షలు

**వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**పార్టీ శ్రేణులతో కేక్ కట్**

రుద్రంపూర్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం రాత్రి ఆయనకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో



పర్యటించిన సందర్భంగా రజాక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం ప్రాంతంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, దేవీ ప్రసన్న, కోనేరు చిన్ని, కనుకుంట్ల శీను, వాసు, జల్లి కిరణ్, సత్తార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగాపురం తండాలో వినాయక మండపాల సందర్శన

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖ ఈఎన్టీ వైద్యులు, కార్పొరేటర్ బీఎస్ రావు**

పాల్వంచ, సెప్టెంబర్ 23,(ప్రభాత వార్త):



పాల్వంచ మండలంలోని పాండురంగాపురం తండాలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి మండపాలను ప్రముఖ ఈఎన్టీ వైద్యులు, 6వ డివిజన్ కార్పొరేటర్ బీఎస్ రావు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న సందర్భంగా మండప కమిటీ సభ్యులను అభినందించి, ప్రజలకు వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అజ్మీరా జగదీష్ కుమార్, భూక్యా విజయ్, భూక్యా రవీందర్, ఉప సర్పంచ్‌లు మార్గం అంకయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే దీప్లా, ప్రేమ్, దేవీలాల్, కుమార్, తరుణ్, అభి, దినేష్, మండప కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వినాయక స్వామికి ప్రత్యేక హారతులు సమర్పించి గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు నిర్వహించారు.

## చిక్కుల శ్రీను మరణం సీఐటీయూకు తీరని లోటు

**- సీపీఎం, సీఐటీయూ నాయకుల నివాళి**

ములకలపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ చిక్కుల శ్రీను మరణం సీఐటీయూ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్‌కు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు .మండలంలోని సుందరయ్య నగర్‌లో బుధవారం చిక్కుల శ్రీను భౌతికకాయాన్ని సందర్శించిన నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు భావజాలంతో పెరిగిన శ్రీను గ్రామీణ పేదలు, కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. భూస్వామ్యానికి వ్యతిరేకంగా పేదల పక్షాన నిలిచి ప్రజలను సమీకరించడంతో పాటు, అమరజీవి చేడె మాధవ్‌తో కలిసి పార్టీ బలోపేతానికి, భూపోరాటాలకు కృషి చేశారని గుర్తుచేశారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో చిక్కుల శ్రీను మృతి చెందడం బాధాకరమన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను ఐక్యం చేసి ఆయన నడిపిన ఉద్యమాలు మరువలేనివని పేర్కొన్నారు. శ్రీను స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మాజీ జెడ్పీటీసీ చేడె పద్మ, సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు, రుక్మధరావు, మేకల రమేష్, సాయి రత్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనూ వెనక్కి తగ్గని ఉదయ్

**రోడ్డుకు అడ్డంగా కూలిన మహావృక్షం తొలగింపు**

**పంచాయతీ సిబ్బందితో కలిసి చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరణ**

ములకలపల్లి సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :



మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ములకలపల్లి-తాళ్లపాయి ఆర్అండ్‌బీ రహదారిపై రింగిరెడ్డిపల్లి మూలమలుపు వద్ద భారీ వృక్షం అకస్మాత్తుగా రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదం పొంచి ఉంది.అదే సమయంలో అటుగా వెళ్తున్న తాళ్లపాయి సర్పంచ్ గద్దం సుజాత భర్త, విలేకరి గద్దం ఉదయ్ వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందిని ఘటనా స్థలానికి రప్పించి, భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వారితో కలిసి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించారు. దీంతో వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి.వర్షంలోనూ వెంటనే స్పందించి రహదారిని క్లియర్ చేయడంపై గద్దం ఉదయ్‌తో పాటు పంచాయతీ సిబ్బంది కొండ్రు రమేష్, బయటి అశోక్‌లను స్థానికులు, వాహనదారులు అభినందించారు.

## గణపయ్య సేవలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

ములకలపల్లి సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో 'బీఎన్బి యూత్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు . నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆ విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి, నాయకులు ఇనుగంటి రాము, పోతుగంటి లక్ష్మణ్, తన్నీరు తులసి రామ్, తన్నీరు రామారావు, తన్నీరు శేఖర్, కొప్పుల మోహన్ రావు, జలగం రవి, ముత్తిని వాసు, జంపాల హరికృష్ణ స్థానిక మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## వర్షాన్ని లెక్కచేయని భక్తజనం భారీగా తరలి వచ్చిన భక్తులతో కిక్కిరిసిన ఆవరణం

**చాలెంజర్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం**

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నా భక్తి ప్రవాహం మాత్రం ఆగలేదు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని లక్ష్మీదేవిపల్లి మండలం కొమరయ్యకాలనీలో చాలెంజర్స్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత 18 ఏళ్లుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న చాలెంజర్స్ యూత్.. ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది భక్తులకు అన్నదానం చేస్తూ సేవా స్ఫూర్తిని చాటుకుంటోంది. ఈ ఏడాది కూడా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు అన్నదానం చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులు, స్థానికులు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధల నడుమ గణనాథుని నిమజ్జన శోభాయాత్ర

**పాల్గొన్న మాజీ ఎంపీపీ భూక్య సోనా**

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):



రేగళ్ల పెద్దతండలోని రామాలయం సన్నిధిలో కొలువైన వరసిద్ధి వినాయకుని నిమజ్జన శోభాయాత్ర బుధవారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల పాటు పూజలు అందుకున్న గణనాథుడి శోభాయాత్రలో మాజీ ఎంపీపీ భూక్య సోనా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తుల కోలాటాలు, గణపతి నామస్మరణలు, యువత సందడి నడుమ శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎండీ రజాక్ జన్మదిన వేడుకలు

**ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో అన్నదానం, కేక్ కట్**

రుద్రంపూర్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని మైన్స్, ఓపెన్‌కాస్ట్, డిపార్ట్‌మెంట్లలో కేక్ కట్ చేసి ఉద్యోగులకు అల్పాహారం, టీ అందించారు. రామవరం ఐఎన్టీయూసీ కార్యాలయంలోనూ వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా జ్యోతి వృద్ధ అనాథాశ్రమంలో అన్నదానం, పండ్ల పంపిణీతో పాటు రైల్వే, బస్‌స్టేషన్ల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పలుచోట్ల మొక్కలు నాటడంతో పాటు మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, డీఎల్ఆర్ కార్మికులు పాల్గొని రజాక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 3.5 కేజీల ఎండు గంజాయి పట్టివేత

ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం



**భద్రాచలం క్రైమ్, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త):**

భద్రాచలం శివారు కూనవరం రోడ్డులో ఇసుక రీచ్ సమీపం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 3.5 కేజీల ఎండు గంజాయిని పట్టుకున్నారు. డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎన్. నరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ సీహెచ్. శ్రీహరిరావు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలోఅనుమానాస్పదంగా వచ్చిన యమహా లీగి ద్విచక్ర వాహనం (గిబి 05 నీ 3115)ను ఆపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నల్గొండ జిల్లా చిట్యాల ప్రాంతానికి చెందిన మస్కు మున్నా, జున్జు శ్రీనివాస్‌లు మారేడుమిల్లి నుంచి ఘట్‌కేసర్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వారి వద్ద నుంచి 3.5 కేజీల గంజాయితో పాటు ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం సామగ్రి విలువ సుమారు రూ. 2.80 లక్షలుగా అధికారులు తెలిపారు. ఇద్దరు నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయి, వాహనం, సెల్‌ఫోన్లను తదుపరి విచారణ నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. తనిఖీల్లో ట్రైనింగ్ ఎస్ఐలు సందీప్, పృథ్వీ, కానిస్టేబుళ్లు వీరబాబు, ప్రసన్నకుమార్, డ్రైవర్ సాయి పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ి కొత్తగూడెం క్రైమ్ , సెప్టెంబర్ 23:**



కొత్తగూడెం పట్టణంలోని బుడిదగడ బస్తీ, ఎస్.కె.టి టవర్స్ అవతల ఉన్న పప్పు మిల్లు సమీపంలోని ఒక రూములో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడు బ్లూ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ప్యాంట్, షూ ధరించి, చేతికి వాచీ ధరించి ఉన్నాడు. సుమారు 35 40 సంవత్సరాల వయసు ఉంటుందని భావిస్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు, గుర్తుపట్టిన వారు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఫోన్ నంబర్లు: 8726182025, 8712682026

## వైద్యులు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే పాయం

**గుండాల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

ఈ మారుమూల ప్రాంతమైన ఉమ్మడి గుండాల మండలంలో ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకు పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని పార్టీ నాయకులు అందజేశారు. జిల్లా లోని పినపాక నియోజకవర్గం మణుగూరు క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె ఖదీర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఆ లేఖలో మండల కేంద్రం లో గల ప్రాథమిక వైద్యశాల నందు వైద్యులు అందుబాటులో లేకపోవడం వలన మండల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని సీజనల్ వ్యాధుల బారిన పడి అటు ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం అందక ఇటు ప్రైవేట్ హాస్పిటల్స్ లో చూపించుకునే స్తోమత లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని మారుమూల ప్రాంతమైన గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో వైద్యులను కేటాయించి 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వెంటనే డి ఎం అండ్ హెచ్ ఓ తో చరవాణి ద్వారా మాట్లాడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ప్రజలు పట్టనాలకు సుదూర ప్రాంతం లో ఉంటారని పూర్తిగా గిరిజన ప్రాంతం అని అలాంటి ప్రాంతంలో అత్యవసర పరిస్థితులు, ప్రాణాపాయ



పరిస్థితులు వాటిల్లక ముందే ఆయా మండలాల్లో గల ప్రాథమిక వైద్యశాల లో వెంటనే డాక్టర్స్ ని కేటాయించి వారిని డిప్యూటేషన్ లో గాని, రొటేషన్ పద్ధతిలో గాని ఉపయోగించ కుండా పర్మనెంట్ గా 24 గంటలు అక్కడే అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని మరొక్కసారి ఇలాంటి పరిస్థితులు పునరావృతం అవకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలివడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమం లో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊకె బుచ్చయ్య, ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, ఆయా మండలాల నాయకులు వాంకుడోత్ బీకోజీ, ఎస్.కె కాసీం, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్‌లో ఘనంగా గణనాథుని నిమజ్జనం



**కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవా ర్త**

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో శ్రీ కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా పూజలందుకుంటున్న గణనాథుడు బుధవారం సాయంత్రం జోరు వర్షంలో నిమజ్జనానికి బయలుదేరాడు. యువకులు బాణాసంఛా కాలుస్తూ మహిళలు కోలాటం, డప్పు వాయిద్యాలతో నడుమ కేరింతల కొడుతూ జై గణేష్ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణనాథుని నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు. పుల్లయ్య బంజర్ గ్రామంలో వినూత్నంగా చక్కర పొంగలి తో నింపిన అరకేజీ బాక్స్ లను ఇంటి ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు యువకులు, కోలాట మహిళలు తదితరులు పాల్గొని వినాయక నిమజ్జనాన్ని విజయవంతంగా ముగించారు.

## గణేష్ మండపాలను దర్శించి పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్.. మహేష్.....



**సత్తుపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటుచేసి కొలువైయున్న గణనాథుని పలు మండపాలను మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని జవహర్ నగర్, సింగరేణి కోటర్స్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను, దర్శించుకుని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గాంధీనగర్ లో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కూసంపూడి మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకుని ఆశీస్సులతో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతవాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, వల్లభనేని పవన్, షేక్ సాంద్ పాషా, అద్దంకి అనిల్, రఘు, తదితర కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## గణనాథుడి సన్నిధిలో ఎస్సై ప్రత్యేక పూజలు



**వైరా టౌన్ సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద వైరా ఎస్సై పుష్పాల రామారావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రెండో వార్డు కౌన్సిలర్ తిరుపతి శివకుమారి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్సై పుష్పాల రామారావును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన వేడుకలను వైరాలో ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించిన ప్రజలకు అభినందనలు తెలిపారు. ఇదే విధంగా భవిష్యత్తులోనూ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ కొణిజర్ల మండల కమిటీ ఎన్నిక.

**కొణిజర్ల సెప్టెంబర్ 23 ప్రభాత వార్త:**

కొణిజర్ల ఎస్సీ కాలనీ కమిటీ హాల్ నందు నేడు ఎమ్మార్పీఎస్ కొణిజర్ల మండల కమిటీ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందిని స్థానిక మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కొర్లకంటి రవికుమార్ మాదిగ ఓ ప్రకటనలో కోరి మాట్లాడుతూ. ఎన్నికకు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి కందికట్ల విజయ్ మాదిగ, ఎం లఎస్పి జిల్లా మాజీ అధ్యక్షులు తురుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ హాజరవుతున్నారని, మండలంలోని వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్ ,ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు అందరు కూడా సకాలంలో హాజరై మండల కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఫార్మర్ ఐడి కొరకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



ఫార్మర్ ఐడి కొరకు రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి బుధ వారం కోరారు. ఆగస్టు 2026 వరకు కొత్తగా పాస్ పుస్తకం పొందిన, గతంలో నమోదు కాకుండా ఉన్న రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి కోసం ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలని అన్నారు. రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) వలన కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. ఒక రైతు ఒక గుర్తింపు, సమగ్ర సేవలు అందుతాయన్నారు. రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) వరి, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటల కొనుగోళ్లకు ,ఎరువుల కొనుగోళ్లకు, బ్యాంకుల ద్వారా పంట రుణాల కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంద న్నారు. రైతు సేవలు, సబ్సిడీలు ఇతర వ్యవసా య సంబంధిత సేవలకు ఈనెల 30 వరకు గ్రామాల్లో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వ హించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద లేదా మీ సేవా సెంటర్‌లో నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం, ఆధార్‌కు లింక్ ఉన్న ఫోన్ నంబర్ తీసుకెళ్లి నమోదు చేసుకోవాలని కోరారు.

# మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం





## తుమ్మల చెరువుకు గోదావరి జలాలు విడుదల

## తొలి విడతలో 4,300 ఎకరాలకు.

## దశలవారీగా 22-23 వేల ఎకరాలకు సాగునీరు

## సీతారామ ప్రాజెక్టుతో సాగునీటి విస్తరణ: మంత్రి తుమ్మల

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:**
రైతుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మారేళ్లపాడులో ఎత్తిపోతల పథకం ప్రారంభమైంది. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం పథకం పంపులను ప్రారంభించి గోదావరి జలాలను తుమ్మల చెరువుకు విడుదల చేశారు. అనంతరం మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని జాతికి అంకితం చేశారు. సుమారు రూ.610 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా అశ్వాపురం మండలంలో 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రులు తెలిపారు. పది నియోజకవర్గాల్లో సాగునీటి విస్తరణ సీతారామ ప్రాజెక్టు ద్వారా సుమారు పది నియోజకవర్గాలకు సాగునీటి విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అశ్వాపురం, పినపాక ప్రాంతాల నుంచి గోదావరి జలాలను పాలేరు వరకు తీసుకెళ్లే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువలకు అవసరమైన అదనపు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇల్లెందు నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు జూలూరుపాడు టన్నెల్, లలితాపురం ఎత్తిపోతల పథకం తదితర అంశాలపై సర్వేలు నిర్వహించి సవరించిన అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భూసేకరణలో రైతులు సహకరించాలని, భూములు కోల్పోయే వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో సాధ్యమైన ప్రాంతాల్లో చిన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను ఏర్పాటు చేసి గోదావరి జలాలను నిల్వ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### 22-23 వేల ఎకరాలకు సాగునీరు

మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తొలి విడతలో 4,300 ఎకరాలకు, దశలవారీగా 22-23 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

రైతులు, పేదలు, గిరిజనులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పులుసుబొంత ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి త్వరలో టెండర్లు పిలిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభంతో అశ్వాపురం, పినపాక ప్రాంత రైతుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. గోదావరి జలాలు తుమ్మల చెరువుకు చేరుకోవడం రైతులకు పండుగ వాతావరణాన్ని కల్పించిందన్నారు. అశ్వాపురం మండలంలో కుడి కాలువ పనులకు సుమారు రూ.130 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కుడి కాలువ ద్వారా తొమ్మిది గ్రామపంచాయతీలకు నీరు అందించి సుమారు 11,981 ఎకరాల కమాండ్ ఏరియాను స్థిరీకరించే అవకాశం ఉందన్నారు.

కుడి, ఎడమ కాలువల ద్వారా 24 గ్రామపంచాయతీల పరిధిలోని 68 గ్రామాలకు, సుమారు 13,037 కుటుంబాలకు, దాదాపు 24 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మారేళ్లపాడు ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలో సుమారు 16 వేల ఎకరాలకు సాగునీరు అందించే పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండతో పాటు మొత్తం ఎనిమిది మండలాల్లో సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీల సర్వే సుమారు 60 శాతం పూర్తయిందన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సుమారు 600 ఎకరాల భూసేకరణ పూర్తయి అవార్డు దశలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, నీటిపారుదల శాఖ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. రెండు రోజులు స్కూళ్లకు సెలవు

## విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించిన కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ అంకిత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెప్టెంబర్ 23, 24 తేదీల్లో రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్.. వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల ఎంఈఓలు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఆర్సీఓలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ పాఠశాలలు తప్పనిసరిగా సెలవు ఆదేశాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కనకగిరి గుట్టలు... ప్రకృతి రహస్యాల గనులు..!!

**జూలూరుపాడు, ప్రభాతవార్త :** చుట్టూ కొండలు.. మధ్యలో దట్టమైన అడవి.. అక్కడక్కడా నీటి వనరులు.. అడుగడుగునా కనిపించే పక్షుల కిలకిలలు.. చెట్ల మధ్య సంచరించే వన్యప్రాణులు.. ఇవన్నీ కలసి కనకగిరి గుట్టలను ఒక ప్రత్యేకమైన ప్రకృతి ప్రయోగశాలగా నిలబెడుతున్నాయి. ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన జీవజాతులే ఈ ప్రాంత జీవవైవిధ్యానికి అద్దం పడుతుంటే.. ఇంకా శాస్త్రీయంగా గుర్తించాల్సిన జీవరహస్యాలు ఎన్ని ఉన్నాయన్నది ఆసక్తి రేపుతోంది.







### 2025 ఫిబ్రవరి 16 నుంచి ప్రకృతి పరిశీలన

కనకగిరి అడవుల్లో ప్రకృతి పరిశీలకులు నిర్వహించిన నేచర్ వాక్ 2025 ఫిబ్రవరి 16న ప్రారంభమైంది. వైల్డ్ తెలంగాణకు చెందిన ప్రదీప్ ప్రజ్, నవీన్ బాలా, మెరాకి ఆర్గనైజేషన్‌కు చెందిన సుజీత్, వోల్ఫ్స్ ఫౌండేషన్‌కు చెందిన హరికృష్ణ, రమేష్, ప్రదీప్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఈ బృందం సుమారు నాలుగు కిలోమీటర్ల అటవీ మార్గంలో దాదాపు 12 గంటలపాటు ప్రకృతి పరిశీలన సాగించింది. అది సాధారణ విహారయాత్ర కాదు.. చెట్ల మధ్య కనిపించిన ప్రతి పక్షి, జంతువు, నీటి వనరుల్లోని జీవుల కదలికలను గమనిస్తూ సాగిన ప్రకృతి అధ్యయనం. ఈ పరిశీలనలో 65 పక్షి జాతులు, 5 క్షీరద జాతులు, 5 చేప జాతులు నమోదయ్యాయి.







### నీలి చెవుల కింగ్‌ఫిషర్‌తో ప్రత్యేక గుర్తింపు

ఈ పరిశీలనలో అందరి దృష్టినీ ఆకర్షించినది బ్లూఇయర్డ్ కింగ్‌ఫిషర్. అటవీ అధికారులు, ప్రకృతి పరిశీలకుల వివరాల ప్రకారం కనకగిరిలో నమోదైన ఈ పక్షితెలంగాణలో తొలి నమోదిత గుర్తింపుగా పేర్కొనబడింది. బ్లాక్‌వింగ్డ్ పైక్, రూఫస్ వుడ్‌పెక్కర్, వైట్‌రంప్డ్ మునియా, బ్లూ థ్రోటెడ్ బ్లూ ఫ్లైక్యాచర్, బ్లాక్‌రంప్డ్ షామా వంటి పక్షులు కూడా ఈ పరిశీలనలో కనిపించాయి.

### మలబార్ జెయింట్ స్క్విరెల్.. మరో ప్రత్యేకత

పక్షులతో పాటు మలబార్ జెయింట్ స్క్విరెల్ వంటి క్షీరదాల ఉనికి కూడా ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని చాటింది. చిన్న విస్తీర్ణంలోనే ఇంత వైవిధ్యం కనిపించడం కనకగిరి అడవుల్లో భిన్నమైన ఆవాసాలు, నీటి వనరులు, వృక్ష సంపద ఉన్నాయన్న విషయాన్ని సూచిస్తోంది.

### 2026లో మరో ఆసక్తికర ఆనవాలు

కనకగిరి జీవవైవిధ్యంపై ఆసక్తిని మరింత పెంచుతూ 2026 మేలో ఫోర్స్టెన్ క్యాట్ స్నేక్ (బోయిగా ఫారస్టెని ) కనిపించింది. ప్రకృతి ప్రేమికులు గుర్తించిన ఈ పాము తెలంగాణలో తొలిసారి నమోదైనదిగా నివేదికలు పేర్కొన్నాయి. చెట్లపై ఎక్కువగా కనిపించే ఈ పాము సాధారణంగా 5 నుంచి 7.5 అడుగుల వరకు పెరుగుతుందని నివేదికలు తెలిపాయి.

### కనకగిరి ఎందుకు ప్రత్యేకం?

కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ విస్తీర్ణం సుమారు 20 వేల హెక్టార్లు. ఇందులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధులు ఉన్నాయి. పులిగుండాల ప్రాంతం ఈ అటవీ వ్యవస్థలో ముఖ్యమైన భాగం. ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం పులిగుండాల రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ 14,422 హెక్టార్లలో విస్తరించి ఉండగా, సుమారు 40 ఎకరాల నీటి విస్తీర్ణం కలిగిన జలాశయం కూడా ఉంది. వలస పక్షులతో పాటు అనేక రకాల వృక్ష, జంతు జీవజాతులకు ఈ ప్రాంతం ఆవాసంగా ఉంది. కొండలు, లోయలు, దట్టమైన అటవీ ప్రాంతాలు, నీటి వనరులు కలిసిన ఈ భౌగోళిక నిర్మాణం కనకగిరిని పక్షులు, క్షీరదాలు, సరీసృపాలు, చేపలు, కీటకాలు, వృక్షజాతులకు అనుకూలమైన ఆవాసంగా మార్చింది. అందుకే ఒక్కో పరిశీలనలో కొత్త జీవజాతుల ఆనవాళ్లు బయటపడుతున్నాయి.

### కనిపించినవి కొన్నే.. కనిపించనివి ఎన్నో...?

ఇప్పటివరకు జరిగిన ప్రకృతి పరిశీలనలు కనకగిరి జీవవైవిధ్యానికి ఒక స్నాప్‌షాట్ మాత్రమే. నాలుగు కిలోమీటర్ల పరిధిలోనే 65 పక్షిజాతులు నమోదైతే.. వేలాది హెక్టార్లలో విస్తరించిన మొత్తం అడవిలో ఇంకా ఎన్ని జీవజాతులు ఉండవచ్చన్నది ప్రశ్న. పక్షులతో పాటు క్షీరదాలు, సరీసృపాలు, ఉభయచరాలు, చేపలు, సీతాకోకచిలుకలు, కీటకాలు, అరుదైన వృక్షజాతులపై సీజన్‌ల వారీగా సమగ్ర శాస్త్రీయ సర్వే జరిగితేనే కనకగిరి అసలు జీవవైవిధ్య ముఖచిత్రం బయటపడే అవకాశం ఉంది.





### ప్రకృతి సంపదకు శాస్త్రీయ రక్షణ

కనకగిరి ఇప్పటికే ప్రకృతి పరిశీలకులను ఆకర్షిస్తోంది. అయితే పర్యాటక అభివృద్ధితో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. శాస్త్రీయ సర్వే.. జీవజాతుల డాక్యుమెంటేషన్.. ఆవాసాల మ్యాపింగ్.. నీటి వనరుల సంరక్షణ వంటి చర్యలు చేపడితే కనకగిరి గుట్టలు భవిష్యత్ తరాలకు మరింత విలువైన ప్రకృతి వారసత్వంగా నిలిచే అవకాశం ఉంది.

**4 కిలోమీటర్ల అడవిలో 12 గంటల ప్రకృతి పరిశీలన**

**65 పక్షులు.. 5 క్షీరదాలు.. 5 చేప జాతుల గుర్తింపు**

**తెలంగాణలో తొలిసారి బ్లూఇయర్డ్ కింగ్‌ఫిషర్ నమోదు**

**మలబార్ జెయింట్ స్క్విరెల్.. అరుదైన జీవవైవిధ్యానికి మరో ఆనవాలు**

**2026లో ఫోర్స్టెన్ క్యాట్ స్నేక్ గుర్తింపు**

**20 వేల హెక్టార్ల విస్తీర్ణం.. ఇంకా వెలుగులోకి రాని జీవరహస్యాలెన్నో...!?**



# న్యాయవాదుల సంక్షేమానికి రూ.25 లక్షలు ఇవ్వాలి



## డెత్/రిటైర్మెంట్ బెనిఫిట్, వైద్య సహాయం పెంచాలి

## జూనియర్లకు నెలకు రూ.10 వేల స్టైఫండ్ ఇవ్వాలి

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**
న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం జిల్లా కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రస్తుతం అందుతున్న రూ.10 లక్షల డెత్/రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలని, న్యాయవాదుల వైద్య సహాయాన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. న్యాయ వృత్తిలోకి కొత్తగా ప్రవేశించే జూనియర్ న్యాయవాదులకు తొలి ఐదేళ్లపాటు నెలకు రూ.10 వేల స్టైఫండ్ అందించాలని కోరారు. ఐలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇతర వృత్తుల్లో లభించే సంక్షేమ ప్రయోజనాలతో పోలిస్తే న్యాయవాదులకు అందుతున్న సహాయం సరిపోవడం లేదన్నారు. తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో ప్రస్తుత వైద్య సహాయం తక్కువగా ఉందని, దాన్ని రూ.5 లక్షలకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా వృత్తిలోకి వచ్చే జూనియర్ న్యాయవాదులకు ప్రారంభ దశలో కేసులు లభించక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నందున ఐదేళ్లపాటు నెలకు రూ.10 వేల స్టైఫండ్ ఇవ్వాలని కోరారు. ఈ మూడు డిమాండ్లను అమలు చేసేందుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేంద్ర న్యాయవాదుల సంక్షేమ నిధి నుంచి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారు పురుషోత్తమరావు అధ్యక్షత వహించారు. జాతీయ కౌన్సిల్ సభ్యుడు జలసూత్రం శివరాం ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ తదితరులు మాట్లాడారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.వి. ప్రసాదరావు, అధ్యక్షుడు పి. కిషన్‌రావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. మణుగూరు, భద్రాచలం, ఇల్లందు కోర్టుల కమిటీ సభ్యులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్తగూడెం జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ ముదుల్కర్, ప్రధాన కార్యదర్శి జి. మహేశ్వరరావుతో పాటు సీనియర్ న్యాయవాదులు ఎల్. సత్యనారాయణ, వి. నాగిరెడ్డి, జి. రామమూర్తి, కె. నాగేశ్వరరావు, ఎం. ఉషారాణి తదితరులు ఐలు డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఐఏఎల్, న్యాయవాద పరిషద్, బీజేపీ లీగల్ సెల్ ప్రతినిధులు కూడా మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కావాలంటే ఇదే విషయాన్ని ఆదాబ్ ఫ్రంట్‌పేజ్ స్టైల్‌లో మరింత ఘాటైన హెడ్డింగ్‌తో, లేదా చిన్న మీడియం సైజ్ ఐటంగా కూడా మార్చవచ్చు.

# హరిణి హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలి



## ప్రధాన రహదారిపై కుటుంబ సభ్యులు, పలు సంఘాలు రాస్తారోకో

## బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాందాస్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:**



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని ఇంద్రపల్లి హరిణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం విషాదకరంగా మారింది. విద్యార్థిని హరిణి మరణం అనుమానాస్పదం కాదని, కచ్చితంగా హత్య అని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మృతురాలు కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాల నాయకులు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. హత్య జరిగి 24గంటలు గడిచినా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. సుమారు గంటకు పైగా ఆందోళన చేపట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సంఘటనా స్థలానికి చుంచుపల్లి, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాయల వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి పలువురు ఎస్సైలు చేరుకుని ఆందోళన విరమించాలని కోరారు. అయినప్పటికి వారు ఆందోళన విరమించలేదు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి కావడంతో విద్యార్థిని మృతదేహం వెంగన్నపాలెం గ్రామానికి చేరుకుంది. దీంతో ఆందోళనకారులు శవాన్ని రహదారిపై పెట్టి ఆందోళన చేసేందుకు అంబులెన్స్ నుంచి దించేందుకు ప్రయత్నం చేస్తుండటంతో పోలీసులు మృతదేహన్ని బయటకు దింపకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో అక్కడకి కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ చేరుకున్నారు. భాదిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని, మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపి నిందితులను పట్టుకుంటామని, తమ విచారణకు సహకరించాలని కోరారు. అయినప్పటికీ వారు ఆందోళన విరమించలేదు. అదే సమయంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొత్తగూడెం నుంచి ఖమ్మం వైపు వెళుతూ ఆందోళనకారుల వద్దకు వచ్చి వారితో మాట్లాడారు. విద్యార్థిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి నిందితులను గుర్తించి విచారణ నివేదికను అందించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆదేశించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆర్డీవోతో విచారణ చేయించాలని సూచించారు. విచారణ నివేదికను సమర్పిస్తే సీఎం దృష్టికి తీసుకెళ్లి బాదిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థిని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. మంత్రి హామీతో వారు ఆందోళన విరమించారు. కాగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ యువతి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నిందితులపై చర్యలతో పాటు, కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దుఃఖంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటానని మనోధైర్యాన్ని ఇచ్చారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా సురేష్

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 23.**

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా గోవింద సురేష్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా సరేష్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ ,కూరపాటి సునీల్ మాదిగ, ం సురుగంటి అంజయ్య మాదిగ సమక్షంలో జరిగిన ఈ కమిటీ ప్రకటన చేశారు. ఉడుగు మధును అధికార ప్రతినిధిగా ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా మాగి వెంకన్న, జినక మల్లయ్యలను ఖరారు చేశారు. ˇ ధర్మపురి చంటి. గొర్రెపాటి శ్రీశైలంలను ప్రధాన కార్యదర్శిగా ,కార్యదర్శులుగా రాయిండ్ల వినోద్, గొర్రెపాటి లింగయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడిగా జినక రమేష్ పేరును ఏకగ్రీవంగా ప్రకటించారు.

## తులస్య తండా, భిక్య తండాలలో మహా అన్నదానం

**కారేపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

సింగరేణి మండలంఅప్పాయిగూడెం గ్రామ పంచాయతీ,వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని తులస్య తండా భిక్య తండా గ్రామాల్లో



బుధవారం మహా అన్నదాన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.తులస్య తండా గ్రామంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి భుక్యా కస్న - కమిలి, భుక్యా విజయ్ - కవిత, భుక్యా వినయ్ - జ్యోతి, భుక్యా అశోక్ - సాల్కు ఇలా సహకారంతో నిర్వహించారు.అదేవిధంగా భిక్య తండా గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.అప్పాయిగూడెం గ్రామంలో కొలువుదీరిన గణపతి విగ్రహం చేతిలోని లడ్డూను వేలం పాటలో అదే గ్రామానికి చెందిన మోడెం వెంకన్న - కృష్ణవేణి దంపతులు వేలం పాటలో 42,500/ రూపాయలకు కు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలకు సహకరించిన దాతలను, అలాగే గణపతి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న మోడెం వెంకన్న - కృష్ణవేణి దంపతులను సర్పంచ్ దండు ప్రవీణ్ గారు అభినందించారుఅన్నదాన దాతల కుటుంబ సభ్యులకు, అలాగే లడ్డూను దక్కించుకున్న మోడెం వెంకన్న - కృష్ణవేణి దంపతుల కుటుంబ సభ్యులకు ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో మోట్లగూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య కార్యదర్శి కృష్ణవేణి సాపా బట్ నాగులు నాయక్, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి

### రాష్ట్రంలో సంక్షేమం పథకాలు పూర్తిగా ఆగిపోయాయి.
### రేగ సమక్షంలో పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరిక.
### మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించిన రేగా.

**గుండాల సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని బి ఆర్ ఎస్ భద్రాద్రి జిల్లా మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం గుండాల మండలంలో పర్యటించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విరుచుకపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంక్షేమ పథకాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రాక్షస పాలన సాగించడం ద్వారా ప్రజలపై ప్రతిపక్ష పార్టీలపై తప్పుడు కేసులు పెడుతూ భౌతిక దాడులకు దిగుతున్నాయని ఆరోపించారు. రానున్నది బీఆర్ఎస్ పార్టీ సర్కారేనని అందరి లెక్కలు తర్వాత జిల్లాలో నేను తేల్చుతానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలు తులం బంగారానికి ఆశపడితే ఉన్న కళ్యాణ లక్ష్మి పోయిందని ఇప్పటికైనా మహిళలు అర్థం చేసుకొని కాంగ్రెస్ సర్కార్ నడ్డి విరవాలని అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఐదు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలను చేశారు మండపాల నిర్వాహకులు రేగా కాంతారావును ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు చేరారు. టీజేఎస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్ రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం పార్టీ అధికార ప్రతినిధి రాము తండ్రి గారైన రామయ్య ఏడాది మాషికానికి హాజరయ్యారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన బొబ్బిలి రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో కోలుకొని వచ్చిన బొబ్బిలి అరుణ ను పరామర్శించి యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలం పరిధిలోని సాయినపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్



బొమ్మెర లక్ష్మి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, పార్టీ నాయకులు గడ్డం వీరన్న, వట్టం రవి, సయ్యద్ అజ్జు, అటికం నాగేశ్వరావు, కాలు, తాటి కృష్ణ, లక్ష్మీనారాయణ, గడ్డం రమేష్, నీట్ట రాములు, రాంబాబు, బండారి రాజు, వెంకన్న, మహేందర్, శోభన్ బాబు, సుధాకర్, లక్ష్మయ్య, సుధాకర్, బాలు, భూ పెల్లి లలిత, చేబోతు గాయత్రి, రాజకుమారి, చంద్రకళ, శ్రీను, రవి, పద్మారావు, సతీష్, ప్రమోద్, ప్రశాంత్, పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ లో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 24:**

మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్ )లో 1, 3 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. మొదటి యూనిట్‌లో వాటర్ ట్యూబ్ లీకేజీ సమస్య, మూడో యూనిట్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ఇందుకు కారణం. దీంతో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. అధికారులు ఇప్పటికే మరమ్మతు పనులు ప్రారంభించారు. మొదటి యూనిట్ గురువారం సాయంత్రం కల్లా అందుబాటులోకి వస్తుందని, మూడో యూనిట్ పునరుద్ధరణకు దాదాపు 15 రోజులు పడుతుందని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న బుధవారం తెలిపారు. ప్లాంట్‌లో నెలకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని, మణుగూరు ఏరియా నుంచి రోజువారీ సరఫరా నిరంతరాయంగా సాగుతున్నందున బొగ్గు కొరత లేదని ఆయన తెలిపారు.

## వర్షంలో తడుస్తూ.. వెలుగు నిలిపిన విద్యుత్ ఏఈ



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

వినాయక నిమజ్జనం అంటే భక్తి, డప్పుల సందడి, లైటింగ్ వెలుగులు. ఆ వెలుగుల వెనుక కంటికి కనిపించని కష్టం ఉంటుంది. ఆ కష్టాన్ని భుజాన వేసుకుని వర్షంలోనూ తడుస్తూ విధులు నిర్వహించిన వ్యక్తే విద్యుత్ శాఖ అధికారి జి.రవి. నిమజ్జనం రోజున ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. నిమజ్జన ఘాట్ వద్ద కరెంటు తీగల మీద చెట్లు పడి, పలుచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడింది. జనం భయపడుతున్న సమయంలో రెయిన్ కోట్ కూడా లేకుండా తన సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు ఏఈ రవి. వర్షంలో తడుస్తూనే లైన్లు చెక్ చేయడం, తడిసిన వైర్లను సరి చేయడం, నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించడం.. అన్నీ స్వయంగా పర్యవేక్షించారు. విద్యుత్ సరఫరా నిరంతరం అందించాలనే లక్ష్యంతో ఆయన పడిన శ్రమను చూసి స్థానికులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఫిదా అయ్యారు. విద్యుత్ ఏఈ రవి సేవలను వివిధ వర్గాల ప్రజలు అభినందిస్తూ ప్రశంసించారు.




## మణుగూరులో గణపతి లడ్డూ రూ.3.47 లక్షలు





**మణుగూరు, ప్రభావార్త, సెప్టెంబర్ 23:**

మణుగూరు బులియన్ మార్కెట్ ఏరియాలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణనాథుడి లడ్డూ ప్రసాదం వేలం పాట ఉత్సాహభరితంగా జరగ్గా బుధవారం నిర్వహించిన ఈ వేలంలో నీరజా జువెలరీ అధినేత కంచర్ల శ్రీనివాస్ రూ.3,47,116 చెల్లించి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.అదేవిధంగా మణుగూరు ప్రధాన సెంటర్‌లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన 47వ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో భవాని ఎలక్ట్రికల్స్ యజమానులు రూ.16 వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా మణుగూరు పట్టణంలో మండపం వద్ద కళాకారుల కోలాటం ప్రదర్శనలు, భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రవచనాలు అందించిన సత్యనారాయణను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్, జువెలరీ మర్చంట్ అసోసియేషన్, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీటీపీఎస్ వద్ద మహాధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త,**



మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)కు సింగరేణి సంస్థ బొగ్గు రవాణాను నిలిపివేస్తే రాష్ట్రం చీకట్లోకి వెళ్తుందని, సరఫరాను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న గురువారం ఉదయం 9 గంటలకు బీటీపీఎస్ ప్రధాన గేటు వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరుకానున్నారని పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువజన విభాగం నాయకులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, నూకారపు రమేష్, ముత్యం బాబు, వట్టం రాంబాబు, అడపా అప్పారావు, ముద్దంగుల కృష్ణ, జావీద్ పాషా, తురక రామకోటి, వనమాల రాంబాబు, కలగూర శంకర్, గుర్రపు సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలలో అప్రమత్తంగా ఉండాలి.

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్24:**

మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎంపిడిఓ సంకీర్త్ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా అయన బుధవారం ఎంపిడిఓ కార్యాలయం నుంచి మాట్లాడుతూ ప్రజలు వాగులు,వంకలు, కల్వర్టులు,లోతట్టు వంతెనలు దాటవద్దన్నారు.పాత, శిథిలావస్థ ఇళ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. తెగిపడిన విద్యుత్ తీగలు,నీటిలో మునిగిన ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలన్నారు.కాచి చల్లార్చిన నీటినే తాగాలని,పిల్లలు,పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పంచాయతీ సిబ్బందికి, అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సామాజిక పెన్షన్ సర్వేలో సరళమైన నిబంధనలు అమలు చేయాలి

### అర్హులను అనర్హులుగా మార్చే ప్రశ్నలు, నిబంధనలకు స్వస్తి పలకాలి
### పాత పెన్షన్లపైనా సమగ్ర విచారణ.. డూప్లికేట్ లబ్ధిదారులను గుర్తించాలి




**ఇల్లందు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

సామాజిక భద్రత పెన్షన్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకున్న వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ఇతర అర్హులపై నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టాలని ఇల్లందు ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అర్హతను నిర్ధారించే పేరుతో దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ప్రశ్నలు అడగకుండా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన వివరాలను మాత్రమే సేకరించాలని డిమాండ్ చేస్తున్నారు. గత నాలుగు ఐదు రోజులుగా ఇల్లందు మండలంతో పాటు మున్సిపల్ పరిధిలో సామాజిక పెన్షన్లకు సంబంధించి అర్హత పరిశీలన కొనసాగుతోంది. అయితే సర్వే సందర్భంగా వ్యక్తిగత, కుటుంబ పరిస్థితులకు సంబంధించిన అనేక వివరాలను అడుగుతున్నారని పలువురు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశాలపై పదేపదే వివరణ ఇవ్వాల్సి వస్తోందని చెబుతున్నారు. అర్హత పరిశీలన పేరుతో ఇబ్బందులు వద్దు పెన్షన్ పొందేందుకు అర్హత కలిగిన పేదలను గుర్తించడం కోసం సర్వే నిర్వహించడం సమంజసమేనని ప్రజలు పేర్కొంటున్నారు. అయితే సర్వే ప్రక్రియ కారణంగా అర్హులైన పేదలు మానసికంగా ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పెన్షన్ అర్హతకు అవసరమైన ఆదాయం, కుటుంబ పరిస్థితి, ఆస్తులు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు వంటి సంబంధిత వివరాలను మాత్రమే పరిశీలించాలని సూచిస్తున్నారు. వితంతువులు, ఒంటరి మహిళల విషయంలో వారి పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరుతున్నారు. భర్త మరణం, విడిపోవడం, కుటుంబ పరిస్థితులు వంటి అంశాలపై అవసరమైన ధ్రువీకరణను తీసుకోవడంతో పాటు, ఆధారాలు అందుబాటులో లేని సందర్భాల్లో స్థానిక స్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పాత పెన్షన్లపైనా సమగ్ర పరిశీలన చేయాలి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిపైనే కాకుండా, ఇప్పటికే సంవత్సరాలుగా సామాజిక పెన్షన్లు పొందుతున్న వారిపైనా ఇదే విధంగా అర్హత పరిశీలన నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో మంజూరైన పెన్షన్లలో కొంతమంది ఒకటి కంటే ఎక్కువ రకాల పెన్షన్లు పొందుతున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో వాటిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకే వ్యక్తి పేరుతో ఒకటి కంటే ఎక్కువ పెన్షన్లు కొనసాగుతున్నాయా? అర్హత కోల్పోయిన తర్వాత కూడా పెన్షన్ పొందుతున్నారా? మరణించిన లబ్ధిదారుల పేర్లు కొనసాగుతున్నాయా? వంటి అంశాలపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. డూప్లికేట్ లబ్ధిదారులను గుర్తిస్తే ప్రభుత్వానికి ఆదా పాత పెన్షన్ డేటాను ఆధార్, కుటుంబ వివరాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారంతో సమన్వయం చేసి పరిశీలిస్తే డూప్లికేట్ లేదా అనర్హులుగా ఉన్న లబ్ధిదారులను గుర్తించే అవకాశం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అటువంటి లబ్ధిదారులను గుర్తించి అనర్హమైన చెల్లింపులను నిలిపివేస్తే ప్రభుత్వ నిధులు ఆదా కావడంతో పాటు, నిజంగా అర్హత ఉన్న పేదలకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే అవకాశం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. అర్హులందరికీ న్యాయం చేయాలి సామాజిక భద్రత పెన్షన్ల ఉద్దేశం ఆర్థికంగా వెనుకబడిన, ఆసరా అవసరమైన వర్గాలకు భరోసా కల్పించడమేనని ప్రజలు పేర్కొంటున్నారు. అందువల్ల సర్వే పేరుతో అర్హులను అనర్హులుగా మార్చే విధంగా నిబంధనలు, ప్రశ్నలు ఉండకూడదని, అదే సమయంలో అనర్హులు లేదా డూప్లికేట్ లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయకుండా కఠినమైన డేటా పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు. కొత్త దరఖాస్తుదారుల అర్హత పరిశీలనతో పాటు పాత పెన్షన్లపై కూడా సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఇల్లందు ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇల్లందులో వర్షంలోనే నిమజ్జనం




**ఇల్లందు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలో గణేష్ నిమజ్జనం గురువారం అయినప్పటికీ పలు విగ్రహాలను బుధవారం రాత్రి నిమజ్జనం చేశారు. ఉదయం నుంచి కురుస్తున్న వర్షం సాయంత్రానికి తగ్గనప్పటికీ కొంతమంది గణేష్ నిర్వాహకులు ఒకరోజు ముందే తమ గణనాథులను నిమజ్జనం చేశారు. నవరాత్రులపాటు విశేష పూజలు అందుకున్న గణేష్ లను ప్రత్యేక వాహనాలలో నిమజ్జనానికి తరలించారు. డీజేలు రద్దు కావడంతో బ్యాండ్ మేళాలతో, బాణాసంచా పేలుస్తూ గణనాథులను నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనానికి తరలి వెళ్తున్న క్రమంలో ఇల్లెందు సీఐ తాటిపాముల సురేష్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ

# వ్యాధుల పట్ల అవగాహనతోనే ఆరోగ్యం పదిలం..

### వైఆర్జికేర్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..



**కొణిజర్ల సెప్టెంబర్ 23 ప్రభాత వార్త:**

మండల పరిధిలో గల సింగరాయపాలెం గ్రామంలో స్థానిక పంచాయితీ ఆఫీస్ వద్ద వైఆర్జికేర్ సంస్థ, స్తానిక ఎంఎల్హెచ్పి శృతి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో పలువురు గ్రామస్తులకు బీపీ ,షుగర్ , హెచ్ఐవి, రక్త పరీక్షలు చేసి,ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల కనీస అవగాహన కలిగి ఉంటేనే ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చునని సూచించి, ముఖ్యంగా హెచ్ఐవి వంటి సుఖ వ్యాధులతో పాటు టీబి వ్యాధులు వంటి వ్యాధుల గురించి అవగాహన కలిగి ఉండడ ముఖ్యమని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారైనా హెచ్ఐవి టెస్ట్ చేయించుకోవడాన్ని విధిగా పాటించాలని,హెచ్ఐవి అంటువ్యాధి కాదని , అవగాహనతో హెచ్ఐవి సోకిన వారి పట్ల వివక్షత భావం లేకుండా చూడాలని, వారిని సమాజంలో గౌరవించాలని కోరి , హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుండి ఉచితంగా ఏఆర్టి మందులు ఇవ్వడంతో పాటు, వారికి ఆసరా పెన్షన్ కూడా ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వేము నాగరాజు , వైఆర్జికేర్ సంస్థ డిఆర్పి. శివ ,సూపర్వైజర్ నరేష్, లింక్ వర్కర్ నాగమణి, ఏఎన్ఎంలు విజయ, సుగుణ రాణి, ఆశా వర్కర్స్ జ్యోతి , సుధారాణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## ఎల్ ఎస్ ఎన్ కార్మికుల బకాయిలు చెల్లించాలి

**టేకులపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**



కే ఓసి ఎల్ ఎస్ ఎన్ కంపెనీలో పనిచేసిన కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని చెల్లించిన తర్వాతనే కంపెనీ వాహనాలు తీసుకెళ్లాలని కోరుతూ కే ఓ సి పిఓ టేకులపల్లి సిఐ బోడు ఎస్ఐ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ ఎల్ఎస్ఎన్ ఓబి పనులు పూర్తి అయినాయని కానీ కార్మికులకు రావాల్సిన సుమారు 15 నెలల ఈపీఎఫ్ నెల జీతం బోనసు తదితర కార్మికుల సౌకర్యాలను చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ కంపెనీ వాహనాలు తీసుకెళ్లటం కొరకు ఏర్పాట్లు చేసుకుంటుందని ఇప్పటికే ఐదు పెద్ద ట్రాలీలను మిషనరీస్ తరలించడం కోసం కే ఓ సి ఓ బి పరిసరాలలో నిలిపి సిద్ధం చేసి ఉంచిందని అన్నారు అట్టి వాహనాలకు సింగరేణి యాజమాన్యం అనుమతి నిరాకరించాలని డిమాండ్ చేశారు కార్మికులకు రావలసిన బకాయిలను ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యం చెల్లించకుండా కంపెనీ వాహనాలను తీసుకెళ్లటేందుకు సింగరేణి యాజమాన్యం అనుమతి ఇచ్చినట్లయితే పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాల్సి వస్తుందని హెచ్చరించారు . ప్రతి కార్మికులకు సుమారు 60 వేల నుండి లక్ష రూపాయల వరకు ఎల్ ఎస్ ఎన్ యాజమాన్యం చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఎల్ఎస్ఎల్ కంపెనీ యొక్క వైఖరిని అర్థం చేసుకొని తమకు రావలసిన బకాయిలకై కార్మికులు సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రఘురాం శ్రీను అశోక్ లాలయ్య రత్నాచారి మోహన్ వస్త్రం లక్ష్మయ్య రామా సాగర్ పాల్గొన్నారు

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**టేకులపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం బద్దు తండ ఏకలవ్య మోడల్ స్కూల్ లో భద్రాద్రి క్లస్టర్ స్పోర్ట్స్ సెలక్షన్ 2026 27 క్రీడా ఎంపికల కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పట్టుదల నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని క్రీడలలో ఉత్తమ ప్రధమ కనబరిచి ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు మూడు రోజులపాటు నిర్వహించిన ఈ క్రీడలలో భద్రాద్రి క్లస్టర్ పరిధిలోని విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొని



ఉత్తమ ప్రతిభ కనబరచనున్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ పాల్గొన్నారు

# మీ ధైర్యంతోనే నాట్లు వేశాం.. మా పంటలను కాపాడారు”

**మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు**

**తెలిపిన పెనుబల్లి రైతులు**

దమ్మపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, రైతులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో పంట పొలాల పరిస్థితులను మంత్రికి వివరించి, నీరందించి పంటలను కాపాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాభావ పరిస్థితులు నెలకొని వర్షాలు తక్కువగా కురుస్తున్నప్పటికీ, వాతావరణ శాఖ హెచ్చరికల నడుమ మంత్రి ఇచ్చిన ధైర్యంతోనే తాము వరి నాట్లు వేశామని రైతులు తెలిపారు.



సమయానికి గోదావరి జలాలను విడుదల చేయించి తమ పంట పొలాలను ఎండిపోకుండా కాపాడారని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా వ్యాప్తంగా రైతులు సాగు చేసిన ఒక్క ఎకరం పంటను కూడా ఎండనివ్వకుండా చూసుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మరోసారి స్పష్టం చేశారు. రైతాంగానికి నీటి ఎద్దడి రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# అధికారుల దృష్టికి వెళ్లినా.. సమస్యలు పరిష్కారం కాలేదు !

**500 మంది విద్యార్థులకు**

**100 మందికే డైనింగ్ హాల్,**

**కురుస్తున్న కిచెన్ షెడ్**

**ప్రాథమిక విద్యార్థులకు టాయిలెట్ల**

**కొరత.. పట్టించుకోని**

**అధికార యంత్రాంగం**

దమ్మపేట రూరల్ ప్రభాతవార్త సెప్టెంబర్ 23 :



వర్షానికి కురుస్తున్న షెడ్డు

గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య, వసతులు కల్పించాల్సిన ఆశ్రమ పాఠశాలలో సమస్యలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి. దమ్మపేట మండలం పార్కలగండి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సుమారు 500 మంది విద్యార్థులు చదువుకుంటూ, హాస్టల్లో ఉంటున్నారు. అయితే వారి సంఖ్యకు అనుగుణంగా కనీస మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు.

**ఫిర్యాదులు చేసినా.. ఫలితం శూన్యం!**

ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఇప్పటికే ఐటీడీఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు వచ్చి చూసి వెళుతున్నారు తప్ప ఇప్పటివరకు పరిష్కారం కాలేదని స్థానికులు చెబుతున్నారు. గ్రామసభల్లోనూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**500 మందికి.. 100 మందికే డైనింగ్ హాల్**

సుమారు 500 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో కేవలం 100 మంది విద్యార్థులకు మాత్రమే సరిపడే డైనింగ్ హాల్ ఉండటం సమస్యగా మారింది. ఒకేసారి విద్యార్థులందరూ భోజనం చేసే అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షం కురిసే సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని తల్లిదండ్రులు చెబుతున్నారు.

**వర్షం వస్తే కిచెన్‌లోకి నీరే!**

పాఠశాల కిచెన్ షెడ్ పరిస్థితి కూడా అధ్వానంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షం కురిస్తే షెడ్‌లోకి నీరు చేరుతున్న పరిస్థితుల్లో వంట చేయాల్సి వస్తోందని చెబుతున్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ అందించే భోజనం తయారయ్యే ప్రదేశంలోనే ఇటువంటి పరిస్థితులు ఉండటం పట్ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిన్నారులకు మరుగుదొడ్ల కరువు**

అదే ప్రాంగణంలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యార్థులు కూడా చదువుతున్నారు. చిన్నారుల సంఖ్యకు అనుగుణంగా బాలురు, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. పరిశుభ్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**సమస్యల పరిష్కారానికి ఇంకెన్నాళ్లు**

విద్యార్థుల సమస్యలను గ్రామసభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



వర్షంలోనే వంట చేస్తున్న దృశ్యం

విద్యార్థుల సంఖ్య కనుగుణంగా కొత్త డైనింగ్ హాల్ నిర్మించడం, కిచెన్ షెడ్ శాశ్వత మరమ్మతులు చేపట్టడం, ప్రాథమిక విద్యార్థులకు ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు వంటి పనులు చేపట్టాలని కోరుతున్నారు. గిరిజనుల విద్యార్థుల కోసం పనిచేస్తున్న ఐసిడిఏ అధికారులు నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలపై శిక్షణ

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికల తయారీలో భాగంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, వి.బి.జి. రాంజీ సిబ్బందికి బుధవారం గండుగులపల్లి రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రవీంద్రరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అడిషనల్ డీఆర్‌డీఓ రవి, ఏపీడీ రమణ, విజయ భాస్కర్‌రెడ్డి, ఈసీ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్‌డీఓ రవి మాట్లాడుతూ వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా వి.బి.జి. రాంజీలో 375 రకాల పనులు ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాబోయే మూడేళ్లలో గ్రామపంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో సామాజిక చిత్రపటం, వనరుల చిత్రపటాలను గ్రామ ప్రజలు, సర్పంచులు, వార్డు సభ్యుల భాగస్వామ్యంతో రూపొందించాలని తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభలో ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గండుగులపల్లి సర్పంచ్ మెచ్చు ఈదప్ప, ఎంపీఓ చిరంజీవి, ఏపీఓ సుధాకర్, జేఈ స్వామి, టీఏ లక్ష్మయ్యతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గండుగులపల్లిలో ఉపాధిహామీ సిబ్బందికి శిక్షణ

దమ్మపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి రైతువేదికలో వీబీ జీ రాంజీ పథకం అమలులో భాగంగా అన్ని పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, వీబీజీ రామ్ జీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమంను ఎంపీడీవో రవీంద్ర రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక తయారీలో విబిజి రాంజీలో 375 రకాల పనులు ఉన్నాయని అన్ని రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాబోయే మూడు సంవత్సరాలకు గ్రామ పంచాయతీని సమగ్రంగా అభివృద్ధి చేయుట కొరకు ప్రణాళికలు మంచిగా చేయాలని అడిషనల్ డీఆర్డీఓ రవి సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో కచ్చితంగా సామాజిక చిత్రపటం, వనరుల చిత్రపటం గ్రామ ప్రజలు సర్పంచ్ వార్డు మెంబర్ల భాగస్వామ్యంతో పూర్తి చేయాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల ప్రణాళికను అక్టోబర్ 2న గ్రామసభలో ఆమోదం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడి రమణ, విజయభాస్కర్ రెడ్డి, ఈసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల వితరణ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



మండల పరిధిలోని నందిపాడు ఎబిపిఎంగా పనిచేసి క్యాన్సర్ వ్యాధితో మరణించిన కోలేటి మేరీ కుమారునికి తపాలా ఉద్యోగులు బుధవార ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని తపాలా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎం దేవకుమారి అధ్యక్షతన ఎస్‌డిఐపి ఎం వీరన్న, పిఎ సాయిబాబు, గ్రామీణ తపాలా సిబ్బంది రూ.25వేలు, జిల్లాలో జిడిఎస్‌లు మరో రూ.30వేలు కలిపి మొత్తం రూ.55వేలను మేరీ కుమారుని బాగోగుల కోసం అతని మేనత్త సాధు భావనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు కృష్ణార్జునరావు, దుర్వాసనరావు, ఎం ధనలక్ష్మి, ఫైజుద్దీన్, దాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిబండ ఇనాం భూములపై
## కదలిన రెవెన్యూ యంత్రాంగం

దమ్మపేట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ముష్టిబండ గ్రామంలో గల ఇనాం భూములకు సంబంధించిన వివాదంపై బుధవారం రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత కొంతకాలం భూముల హక్కుల కోసం పోరాడుతున్న ముష్టిబండ దళితుల వినతి మేరకు ఆరఐ భిక్షం, జిపిఓ సూరయ్యలు గ్రామానికి వెళ్లి భూములను పరిశీలించారు. తమ పూర్వీకుల నుండి సాగులో ఉన్న భూములు తమ ఆధీనంలో లేకుండా పోయాయని, భూములకు సంబంధించిన రికార్డులు, ఇతర ఆధారాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. జోరు వానలోనూ తమ వద్ద ఉన్న పాత పత్రాలు, సాగుకు సంబంధించిన ఆధారాలను అధికారులకు భూముల వద్ద చూపిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో భూ హక్కుల కోసం పోరాడుతున్న కొలికపోగు కాంతారావు, దాట్ల మధు, ధర్మరాజు, జగపతిరావు, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.



# చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫామ్లపై సెర్ప్ సీఈవో సమీక్ష

కారేపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవా ర్త

చేయూత పెన్షన్ల అమలు, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ల పంపిణీ తదితర అంశాలపై మహిళా సంఘం గ్రామ సమాఖ్యల ప్రతినిధులతో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంబంధిత పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు అందుతున్న సేవలు...చేయూత పెన్షన్ల అమలు, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సంబంధిత పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు అందుతున్న సేవలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. చేయూత పెన్షన్లకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సకాలంలో



పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సీఈవో గ్రామ సమాఖ్య మహిళా సంఘం నాయకులకు (విఓఏ) సూచించారు. గ్రామస్థాయిలో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తూ, సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని గ్రామ సమాఖ్యల ప్రతినిధులకు సూచించారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అందించే యూనిఫామ్ల నాణ్యత, తయారీ, పంపిణీ ప్రక్రియపై సమీక్షించారు. విద్యార్థులకు యూనిఫామ్లు నిర్ణీత సమయంలో అందేలా మహిళా సంఘాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పథకాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సెర్ప్ సీఈవో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏటీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ కృషి వల్ల చేయూత పెన్షన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అక్టోబర్ నెలలో పెన్షన్ల అందజేస్తుందన్నారు గ్రామ సమాఖ్యలు ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర ఉన్నందున, క్షేత్రసాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు గౌసియా బేగం, జైపాల్, ప్రసాద్, పద్మ, రాజేశ్వరి, సుమ, రేణుక, వీరస్వామి, అకౌంటెంట్ నాగుబండి నాగలక్ష్మి, గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# వినాయక మండపం వద్ద "ఇరుముడి" సినిమా ప్రదర్శన

.ఏన్కూర్, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త

ఏన్కూరులోని చెరువుకట్ట బజార్లో ఏర్పాటు చేసిన గ ణేష్ మండపం వద్ద "ఇరుముడి" సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా ప్రదర్శనను వీక్షించేందుకు సాయంత్రం నుంచే భక్తులు మండపం వద్దకు చేరుకున్నారు. తొమ్మిది రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు..తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద ప్రతిరోజూ



వివిధ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తి..ఉత్సా హం..కలగలిసిన వాతావరణం..గణేష్ మండపం వద్ద పూజా కార్యక్రమాలతో భక్తి వాతావరణం నెలకొనగా..సినిమా ప్రదర్శనతో ఉత్సాహ భరితమై న సందడి కనిపించింది.పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో మండపం పరిసర ప్రాంతం కళకళలాడింది.ఉత్సవ కమిటీ సభ్యులు..మండపం నిర్వాహకులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీస భ్యులు,మండపం నిర్వాహకులు, గ్రామస్తులు,మహిళలు,యువత,చిన్నారులు తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో టెండర్లు..వేలం

**అక్టోబర్ 1న ఉదయం 11:00 గంటలకు**

ఏన్కూరు,సెప్టెంబర్ 23: ప్రభాత వార్త

:మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వివిధ సేవలు,దుకా ణాల నిర్వహణకు సంబంధించి టెండర్లు,బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలి పారు.ఈ ప్రక్రియను 2026 అక్టోబర్ 1న ఉదయం 11 :00గంటలకు దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్ల కాలపరిమితితో వేలం..దేవస్థానానికి సంబంధించిన పలు సేవలు,వస్తువుల విక్రయాలు,సేకరణ హక్కులను రెండు సంవత్సరాల కాల పరి మితికి బహిరంగ వేలం ద్వారా అప్పగించనున్నట్లు అధికారులు తెలిపారు. కొబ్బరి కాయలు,పూజా సామాన్లు..రూ.50,000 వేలు,ఫ్యాన్సీ,బొమ్మల దుకాణం..రూ.30,000 వేలు,పాలు, బెల్లం,బి య్యం ప్రోగు చేసుకునే హక్కు కు రూ.10,000 వేలు,కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కుకు రూ.10,000 వే లు,పాలపొంగలి షెడ్లో గ్యాస్ సరఫరా చేసే హక్కుకు రూ.30,000 వేలు, కూల్డ్రింక్స్, మినరల్ వాటర్.. రూ.10, 000 వేలు కనీస ధరగా నిర్ణయించారు. వేలం,టెండర్లో పాల్గొనే వారు దేవస్థానం ని ర్దేశించిన నిబంధనలు,షరతులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్కు ఘనంగా సన్మానం

వైరా టౌన్ సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త)

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రాజశేఖర్ నగర్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్కు పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్ల రంగారావు, రాంపూడి రోశయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, చెరుకూరి కిరణ్, కౌన్సిలర్ మేర్ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వీరంశెట్టి సీతారాములు, అశోక్, రాజశేఖర్ నగర్



ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు గణనాథుడిని భక్తితో పూజించి, తమ కోరికలు నెరవేరాలని కోరుకుంటారని తెలిపారు. విఘ్నాలను తొలగించే గణనాథుడు ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు ప్రసాదించాల ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పైడిపల్లి శ్రీను సూర్యదేవర శ్రీధర్, విలాసాగరం నరేష్, హరి శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, బొల్లెపల్లి శ్రీనివాసరావు, చెరుకూరి కిరణ్, పువ్వాళ్ల రాజా, అమర్ నేని కృష్ణ, వీరవనేని చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో ఎడతెరిపి లేకుండా వర్షం

## గణేష్ నిమజ్జన వేడుకలకు అంతరాయం

కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

:కామేపల్లి మండలం లో బుధవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం తో వర్షం కురిసింది. దీంతో గణేశ్ నిమజ్జన వేడుకలకు అంతరాయం కలిగింది.ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు ఇబ్బంది లు పడ్డారు.ఈ వర్షం తో వరి పంటకు మేలు జరుగుతుం దగా,కాయలు ఏర్పడిన పత్తి చెట్లు గాలులకు విరిగిపోయే ప్రమాదం ఉందని పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.







## వినాయక ఉత్సవాలకు సర్పంచ్ 5016 విరాళం



కారేపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాధరం గ్రామపంచాయతీ టీసీ కాలనీ యాదవ సెంటర్ నందు నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ఐదువేల 16 రూపాయల విరాళాన్ని కమిటీకి బుధవారం అందజేశారు.యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానా కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఇందిరమ్మ డైరెక్టర్ నరేష్ కుమార్ అజ్మీర శారద భట్టు సంగయ్య కోయిల శ్రీనివాసరావు బట్టు నరసయ్య కవిటి నాగేశ్వరరావు బట్టు నరేష్ టీసీ కుల పెద్దలు యూత్ వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆయుర్వేదంతో ఆరోగ్యం యోగాతో రోగాలు దూరం

కారేపల్లి: సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

యోగాతో రోగాలు దూరం అవుతాయని, ఆయుర్వేద మందుల వాడకంతో సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు జి. తన్మయి అన్నారు.11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం కారేపల్లి మండల కేంద్రంలోని



తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల జూనియర్ కళాశాల లో బుధవారం చిన్నారులకు ఆయుర్వేదం,యోగా పై అవగాహన కల్పించి, ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తన్మయి మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యాన్ని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఆయుర్వేద మందులు ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుతాయని, ఈ మందులు వాడడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయమవుతాయన్నారు. అదేవిధంగా బాలికలకు వచ్చే జబ్బుల గురించి వివరించి, వాటిని ఏ విధంగా నివారించుకోవాలో తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి .సావిత్రి , వైద్య సిబ్బంది ఫార్మసిస్ట్ స్వాతి ,ప్రభాకర్ ,నర్సింగ్ ఆఫీసర్ జె .మోనిక పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన వేడుకలు గ్రామాల్లో నిమజ్జన స్థలాలని పరిశీల న

కారేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాత వార్త

గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు కారేపల్లిలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం నిమజ్జనం నిర్వహించే చెరువు ప్రాంతాలను తాసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. వినాయక నిర్వహణ కమిటీ సభ్యులతో సంప్రదించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత పంచాయితీ శాఖ సిబ్బందికి సూచనలు చేశారు. చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్లు, విద్యుత్ సౌకర్యం, లైటింగ్, బారికేడ్లు, వాహనాల రాకపోకలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. నిమజ్జన సమయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# సత్తుపల్లిలో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి బ్రేక్

**నిలిచిపోయిన 50 వేల టన్నుల బొగ్గు**

**2 లక్షల60 వేల క్యూబిక్ మీటర్ల**

**ఓబికి అంతరాయం**

సత్తుపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావం తుఫానుగా మారి మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నవర్షం మూలంగా సత్తుపల్లి సింగరేణి ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడింది. సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులలో వర్షపు నీరు చేరటం మూలంగా 50వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, రెండు లక్షల అరవై వేల క్యూబిక్ మీటర్ల (ఓబి) కి తీవ్ర అంతరాయం



ఏర్పడింది. మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షం ప్రభావము మూలంగా పై రెండు ఓపెన్ కాస్ట్ గనులలో నీరు చేరటం మూలంగా బొగ్గు ఉత్పత్తికి, ఓవర్ బర్డెన్ ( ఓబీకి) తీవ్ర అంతరాయం ఏర్పడింది. జేవియర్ ఓపెన్ కాస్ట్ లో ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే 40 వేల టన్నుల బొగ్గు, రెండు లక్షల క్యూబిక్ మీటర్లఓవర్ బర్డెన్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిష్టారం ఓపెన్ కాస్ట్ లో రోజువారి ఉత్పత్తి అయ్యే 10,000 వేల టన్నుల బొగ్గు కు, 60 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ కు అంతరాయం ఏర్పడింది. వర్షం ప్రభావం మూలంగా వాహనాలు ఎక్కడకక్కడే నిలిచిపోయాయి. ప్రతిరోజు ఏరియాలో లోని పై ఓసిల్లో ఉత్పత్తి అయ్యే బొగ్గు బుధవారంనిలిచిపోయినట్లు సింగరేణి జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారిఅన్నారు . ఓసీల్లోచేరిన నీటిని పైపుల ద్వారా బయటికి తీపిస్తున్నట్లు తెలిపారు.




## సింగరేణి కార్మికులకు శుభవార్త

సత్తుపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

సింగరేణి లో పనిచేస్తున్న కార్మికులకు యాజమాన్యం శుభవార్త తెలియజేసినట్లు సత్తుపల్లి జేవిఆర్ఓసి ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరంలో అండర్ గ్రౌండ్ విభాగంలో 190 మస్టరులు , సర్ఫేస్ విభాగంలో 240 మాస్టర్లు పూర్తి చేసిన కార్మికులకు సంస్థ జనరల్ అసిస్టెంట్ హోదా కల్పించినట్లు ఆయన తెలిపారు. 2025 సంవత్సరం లో అర్హతకు సంబంధించిన మస్టర్లు పూర్తిచేసిన కార్మికులకు 2026 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి జనరల్ అసిస్టెంట్ హోదా కల్పించనున్నట్లు యాజమాన్యం అంగీకరించిందని దారా భీమయ్య తెలిపారు. అర్హతల కార్మికులకు ఆఫీసు నుండి ఆర్డర్లను ఈ నెలాఖరు లోపుజారీ చేయనున్నట్లు సంస్థ తెలిపిందనిభీమయ్య తెలిపారు.

## సింగరేణి పీవీఎన్ఆర్ కాలనీలో గణేష్ నవరాత్రులు

**దర్శించుకున్న ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు**

సత్తుపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పీవీఎన్ఆర్ కాలనీలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు అయిన9వ రోజు నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, కాలనీ వాసులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గణేశుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్నవరాత్రిఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావుకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కమిటీ సభ్యులు చంద్రశేఖర్, మల్లేష్, నాగప్రకాష్, రఘువీర్, షణ్ముఖ చారి, దాసరి శీను, సందీప్, సతీష్, లక్ష్మణ్, రఘుపతి, నరేందర్, రాజేందర్, గోనె సతీష్ కుమార్ తదితరులతో పాటు కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం గణనాథుని ఊరేగింపుగా తీసుకెళ్లి తామరచెరువులోని కమిటీని నిర్వాహకుల ఆధ్వర్యంలో నిమజ్జనం చేశారు.

## రాతోని లిఫ్ట్ కు అద్దె ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసిన కనగాల సాంబశివరావు

పెనుబల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం పెనుబల్లి రాతోనిలిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్లు దొంగల పాలు కావడంతో ప్రస్తుత పంటలను ఆదుకునేందుకు గంగాదేవిపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కనగాల సాంబశివరావు రైతుల బాధను అర్థం చేసుకొని సుమారు 2.50 లక్షలు సొంత ఖర్చులతో అద్దె ట్రాన్స్ఫార్మర్ (750 వాట్స్) ను రైతులకు అందించారు. ఈ సందర్భంగా బుధవారం రాతోని లిఫ్ట్ కమిటీ సభ్యుల సమావేశంలో కనగాల సాంబశివరావు వెల్లడి చేసి పెనుబల్లికి ట్రాన్స్ఫార్మర్ను తెప్పించారు. రాథోని లిఫ్ట్ నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు టెండర్లు ప్రక్రియ పూర్తయింది. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు సమయం పడుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుత పంటను కాపాడేందుకు రైతుల బాధను అవసరాలను అర్థం చేసుకున్న కనగాల సాంబశివరావు రైతుల తరఫున నిలబడి సొంత ఖర్చులతో పంట పండించేంతవరకు అద్దె ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటుచేసి రైతులను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రాతోని లిఫ్ట్ ఆయకట్టు రైతులు సాంబశివరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బత్తులపల్లి గణేష్ మండపం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం

కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలోని గణేష్ మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు ఉమారాణి నాగరాజు పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం లడ్డూలు పంపిణీ చేశారు వినాయక ఉత్సవాల సందర్భంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలు అవుతాయి వచ్చారు గణేష్ మండప కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

**ప్రభాతవార్త ప్రత్యేక కథనం**

కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

వర్షాలు, ఈదురు గాలుల సమయంలో విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్ఫార్మర్లు మరియు ఇతర విద్యుత్ పరికరాలు తడిసే అవకాశం ఉంటుంది. కాబట్టి తడిచేతులతో స్విచ్లు, విద్యుత్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకకూడదు ఇళ్లలోని స్విచ్ బోర్డులు, మీటర్లు మరియు ఇతర విద్యుత్ పరికరాల్లోకి నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ తీగ తెగి నేలపై పడినట్లయితే దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాకకూడదు లేదా తొలగించే ప్రయత్నం చేయకూడదు. ఆ ప్రాంతానికి ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, పశువులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుని వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలి. వర్షాల సమయంలో నీరు నిలిచిన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ ప్యానెల్స్ మరియు ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి. నీటిలో విద్యుత్ ప్రవాహం ఉండే అవకాశం ఉన్నందున, నీరు నిలిచిన ప్రదేశాల్లో విద్యుత్ పరికరాలను ఆపరేట్ చేయడం చాలా ప్రమాదకరం. ఈదురుగాలుల కారణంగా చెట్లు లేదా కొమ్మలు విద్యుత్ తీగలపై పడే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భాల్లో ప్రజలు స్వయంగా చెట్లను లేదా కొమ్మలను తొలగించకుండా.. విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. ఇంట్లో ఏదైనా విద్యుత్ లోపం కనిపిస్తే అనుభవం లేని వ్యక్తులతో మరమ్మతులు చేయించకుండా, అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్ సహాయం తీసుకోవాలి. రైతులు కూడా వర్షాకాలంలో పొలాల్లోని విద్యుత్ స్తంభాలు, తీగలు మరియు ట్రాన్స్ఫార్మర్ల వద్దకు అవసరం లేకుండా వెళ్లకూడదు. వర్షాకాలంలో విద్యుత్ తీగ కనిపిస్తే దూరంగా ఉండాలి – తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకకూడదు.

## పాకల గూడెం గణేష్ మండపంలో మహా అన్నదానం

సత్తుపల్లి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



గణేష్ వినాయక సమితి నవరాత్రులు సందర్భంగా సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామంలో కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గణనాథుడికి ప్రతిరోజుకమిటీనిర్వాహకులుఆధ్వర్యంలోమండపంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు అందిస్తూ ఉన్నారు. 9వ రోజు బుధవారం సందర్భంగా గణేష్ మండపంలో ఉపసర్పంచ్ చిన్న శెట్టి మాధవరావు, గ్రామప్రముఖులు తిరుమల శెట్టి సాయిబాబు, మలిశెట్టి శ్రీనివాసరావు, గుమ్మల్ల అప్పారావు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుని సన్నిధిలో కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాదాన్ని భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

కల్లూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమం కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాగులు,చెరువు ల వద్ద ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి తెలిపారు. తమ సిబ్బందితోపాటు, అగ్నిమాపక కేంద్రం ను వారి సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఒకేసారి ఒకేరోజు నిమజ్జన కార్యక్రమాలు 23 గ్రామాలలో మున్సిపాలిటీలో ఒకే రోజు 30 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తుండటంతో అధికారులు మరియు పోలీస్ బందోబస్తు చర్యల మధ్య నిమజ్జనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవ కమిటీలు నిర్వహిస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు తోపాటు అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.



# ఘనంగా ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

## తల్లంపాడులో ఆయుర్వేద వైద్యశిబిరం విజయవంతం

**ఖమ్మం రూరల్ , సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త ) :**

ధన్వంతరీ జయంతి, 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని బుధవారం తల్లంపాడు ఆయుర్వేద ఆసుపత్రిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సీనియర్ ఆయుర్వేద వైద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మొదటి రోజైన 21వ తేదీన వయో



వృద్ధులకు ఆరోగ్య కరమైన ఆహారాలపై అవగాహన, అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్య పదార్థాలపై పోషణ అభియాన్ అవగాహన, రెండో రోజు ఈనెల 22న యోగా వాక్, ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు యోగా ధ్యానం చేయించి అవగాహన కల్పించామని, మూడవ రోజైన ఆయుర్వేద దినోత్సవం రోజు ఆయుర్వేద సృష్టికర్త ధన్వంతరి చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ, ఆయుర్వేద వైద్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆయుష్ విభాగం నందు ఆయుర్వేదం, యోగ, యునాని, సిద్ధ, హోమియో అంతర్భాగాలని తెలిపారు. అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందించబడుతుందని, ఆయుర్వేదం, యోగ అనేవి సంపూర్ణ ఆరోగ్యం కోసం ఎంతో దోహద పడతాయని తెలిపారు. ఈ వైద్య శిబిరం లో సుమారు 90మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సర్పంచ్ అంబేద్కర్, ఉప సర్పంచ్ అరవింద్, వార్డు సభ్యులు, ఫార్మసిస్ట్ వజ్రమ్మ ఎం ఎన్ ఓ లింగయ్య, యోగా శిక్షకులు కొండల్ రావు, శివాని, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

ఆయుర్వైద్య పితామహుడు, మహర్షి ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం వేడుకలు బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఘనంగా నిర్వహిం చారు. తొలుత మహర్షి ధన్వంతరి చిత్రపటానికి వైద్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ మంగళ, డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు, ఆయుర్వేద గొప్పతనం, ఆహారపు అలవాట్లు ఔషధ మొక్కల వినియోగం, రోగులకు అందుతున్న సేవల గురించి వివరించారు. పురాతన కాలంలో



ఆయుర్వేద వైద్య రంగానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చిన వైద్య మహర్షి ధన్వంతరి చేసిన సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రకృతిలో లభించే అనేక ఔషధ మొక్కలు వన మూలికల ద్వారా తయారు చేసిన మందులతో రోగులకు అద్భుతమైన సేవలు అందించారన్నారు. అనేక మంది రోగులు ప్రాణాపాయ స్థితి నుండి కోలుకొని సంపూర్ణమైన ఆరోగ్యంతో అనేక ఏళ్లపాటు సంతోషకరమైన జీవితాన్ని కొనసాగించారన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో అందుతున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, సంపూర్ణమైన ఆరోగ్యంతో ఆనందంగా జీవించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. అనంతరం, హోమియో డాక్టర్ నీలిమ ఆధ్వర్యంలో రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్ మంకెనపల్లి క్రాంతి కిరణ్, ప్రియాంక, ఫార్మసిస్ట్ మాన్ సింగ్, దేవయ్య, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం నేలకొండపల్లి నందు భక్తులు వినాయక నిమజ్జనం ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే, మండలం లోని వివిధ గ్రామాలలో వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామచంద్రాపురం, రాజేశ్వరపురం, నేలకొండపల్లి తదితర గ్రామాలలో చివర రోజు అన్నదానం నిర్వహించారు. మండలం లోని రాజారాంపేట లో లడ్డు వేలం పాటను నిర్వహించారు. గ్రామానికి చెందిన కంటు రామయ్య కుటుంబ సభ్యులు రూ.80 వేలకు వేలం పాటలో లడ్డు ను సొంతం చేసుకున్నారు. అదే విధంగా మండపం





వద్ద ఉంచిన పెన్ను వేలం పాటను రూ.16,500కు గోనెల ఉపేందర్ దక్కించుకున్నారు. నేలకొండపల్లి లో మండపం వద్ద లక్కీ కూపన్ లాటరీ ద్వారా కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి అన్నపూర్ణ లడ్డు ను దక్కించుకున్నారు. మండలం లోని వినాయక నిమజ్జనం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండల తహశీల్దార్ పి. రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎస్సై శ్రీనివాసరెడ్డి లు పర్యవేక్షించారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన విగ్రహాలను బౌద్ధక్షేత్రం వద్ద గల బాలసముద్రం చెరువు, చెరువుమాధారం చెరువు లో నిమజ్జనం చేశారు. వివిధ గ్రామాలలో డీజెలతో ప్రదర్శనలు నిర్వహించటంతో డిజేలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. పలు చోట్ల కమిటి ప్రతినిధులు బాణాసంచాలు కాల్చి నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆనందోత్సాల మధ్య నిమజ్జన కార్యక్రమం వేడుకగా ముగిసింది.




## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరగాలి.



**కూసుమంచి, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త ) :**

మండలంలోని జీళ్లచెరువు గ్రామ ఊర చెరువులో నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో జశ్వంత్ కుమార్, కూసుమంచి ఎస్ఐ నాగరాజు, నేలకొండపల్లి ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జీళ్లచెరువు గ్రామ సర్పంచ్ ఐతగాని వెంకటరమణ, ఐతగాని నాగేశ్వరరావు, బానోత్ శ్రీను నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జీళ్లచెరువులో ప్రశాంతంగా నిమజ్జనం..



**కూసుమంచి, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త ) :**

కూసుమంచి మండల వ్యాప్తంగా కొలువైన గణేష్ విగ్రహాలను జీళ్ల చెరువు గ్రామంలోని ఊర చెరువులో నిమజ్జనం చేసేందుకు ప్రత్యేక ఘాట్ ఏర్పాటు చేసినట్లు సీఐ సంజీవ్ తెలిపారు. ఈ నిమజ్జన ఘాట్ వద్ద 30 మంది గజ ఈతగాలను ఒక భారీ క్రేను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు అంతా సమన్వయం చేసుకొని నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా బుధవారం నిమజ్జనానికి వచ్చిన విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసినట్లు సీఐ తెలిపారు. ఉత్సవ కమిటీల సభ్యులు గ్రామాలలో పోలీసు సిబ్బందికి సహకరించి త్వరితగతిన నిమజ్జనం ఘాటుకు విగ్రహాలు తరలే ఎందుకు సహకరించాలని సూచించారు. డీజే లకు అనుమతి లేదని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు. పోలీస్ శాఖలోని కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు విగ్రహాలు నిమజ్జన ఘాటుకు తరలించే విధంగా ఎస్సై నాగరాజును ఆదేశించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో సీఐ సంజీవ్ తో పాటు కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ జశ్వంత్ కుమార్, ఎస్ ఐ నాగరాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవా సంకల్ప అభియాన్ వేడుకలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవమును పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవా సంకల్ప అభియాన్ పక్షోత్సవ వేడుకల కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగారెడ్డిపాలెం అంగన్వాడీ స్కూల్ నందు వారు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి, చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు




పరిసరాలను శుభ్రపరిచారు. అంతకు ముందు అంగన్వాడి పాఠశాల ఉద్యోగులు, సిబ్బందిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు నెల రోజుల పాటు జరిగే ఈ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా పలు సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు చెప్పారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్. షరీపుద్దీన్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల బిజెపి ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, మండల బిజెపి నాయకులు గెల్లా చక్రపాణి, ధరావత్ వీరునాయక్, బానోతు శ్రీనివాస్, తుపాకుల సంజన, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
## ఇంటింటా ఇందిరమ్మ భరోసా
## మూడో విడతలో మరిన్ని ఇళ్లు
## అవసరమైతే నాలుగో విడతలోనూ మంజూరు
## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం : మంత్రి పొంగులేటి



**భద్రాచలం, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త):** పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భద్రాచలం అంబ సత్రం మార్గంలోని కాలనీలో లబ్ధిదారు మామిడి మోనిక నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని బుధవారం మంత్రి ప్రారంభించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పించి వారి జీవితాల్లో ఆనందం నింపడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశమన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ మూడో విడతలో, అవసరమైతే నాలుగో విడతలోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మతాలకతీతంగా.. మానవత్వమే మిన్న



## వినాయకుడి లడ్డూను రూ.60,500కు సొంతం చేసుకున్న ముస్లిం సోదరుడు
## గణేశ్ నవరాత్రుల్లో వెల్లివిరిసిన మతసామరస్యం
## భక్తికి మతం అడ్డుకాదు.. మనుషులంతా ఒక్కటే అని చాటిన షేక్ హుస్సేన్

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** మతాలు వేరైనా.. మనసులు ఒక్కటే. పూజలు, పండుగలు వేరైనా.. పరస్పర గౌరవం, సోదరభావం ఉంటే మానవత్వమే అన్నింటికంటే గొప్పదని చాటే ఘటన ఖమ్మం రూరల్ మండల పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో హిందూ-ముస్లిం మత సామరస్యం వెల్లివిరిసింది. వినాయకుడి లడ్డూ వేలంలో ముస్లిం సోదరుడు షేక్ హుస్సేన్ పాల్గొని ఏకంగా రూ.60,500కు లడ్డూను సొంతం చేసుకోవడం స్థానికంగా ప్రత్యేకంగా నిలిచింది.

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు శ్రీరాంనగర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద మంగళవారం రాత్రి లడ్డూ వేలంపాట నిర్వహించారు. నిమజ్జనానికి ఒక రోజు ముందు నిర్వహించిన ఈ వేలం పాటలో కాలనీవాసులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయకుడి లడ్డూను దక్కించుకునేందుకు పలువురు పోటీ పడటంతో వేలంపాట ఆసక్తికరంగా సాగింది. ఒక్కసారి ధర పెరుగుతుండటంతో అక్కడి వాతావరణం సందడిగా మారింది.



### రూ.60,500కు దక్కించుకున్న హుస్సేన్...

వేలంపాటలో ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ హుస్సేన్ పాల్గొని రూ.60,500కు వినాయకుడి లడ్డూను సొంతం చేసుకున్నారు. మతపరమైన భేదాలకు అతీతంగా షేక్ హుస్సేన్ గణేశుడి లడ్డూను వేలంలో దక్కించుకోవడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. ఈ విషయం తెలిసిన వెంటనే కాలనీవాసులు హుస్సేన్‌ను అభినందించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తితోపాటు సోదరభావానికి, మతసామరస్యానికి వేదికగా నిలవాయని పలువురు పేర్కొన్నారు. లడ్డూ వేలం సందర్భంగా హుస్సేన్ వ్యవహరించిన తీరు అక్కడి వారిలో ప్రత్యేక చర్చకు దారితీసింది. సాధారణంగా పండుగలను ఆయా మతాలకు పరిమితం చేస్తూ చూసే పరిస్థితులకు భిన్నంగా.. ఇతర మతాల పండుగల్లోనూ సోదరభావంతో పాల్గొనడం ద్వారా హుస్సేన్ ఆదర్శంగా నిలిచారని స్థానికులు చెబుతున్నారు.

### పండుగ ఏదైనా.. అందరిలోనూ భాగస్వామ్యమే

షేక్ హుస్సేన్ గత కొన్నేళ్లుగా శ్రీరాంనగర్, పరిసర ప్రాంతాల్లో కుల, మత భేదాలు లేకుండా జరిగే వివిధ పండుగలు, శుభకార్యాల్లో పాల్గొంటున్నట్లు స్థానికులు తెలిపారు. సంతోషాన్ని పంచుకోవడంలో మతం అడ్డుకాదని, కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవాలనే భావనతో ఆయన అందరితో కలిసిమెలిసి ఉంటారని పేర్కొన్నారు. గణేశ్ నవరాత్రి వేడుకల్లోనూ అదే స్ఫూర్తితో పాల్గొని లడ్డూ వేలంలో రూ. 60,500కు దక్కించుకోవడం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. వినాయకుడి లడ్డూను సొంతం చేసుకున్న అనంతరం హుస్సేన్‌ను కాలనీవాసులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పండుగలు కేవలం మతపరమైన కార్యక్రమాలు మాత్రమే కాదని, ప్రజల మధ్య ప్రేమ, ఆప్యాయతలు పెంచే సామాజిక వేదికలని పేర్కొన్నారు. ఒకరి పండుగలో మరొకరు భాగస్వాములు కావడం ద్వారా సమాజంలో సోదరభావం మరింత బలపడుతుందని అన్నారు.

### భాయి భాయి అంటూ చాటిన సోదరభావం..

గణేశ్ ఉత్సవాల వేళ ముస్లిం సోదరుడు లడ్డూను సొంతం చేసుకోవడం శ్రీరాంనగర్‌లో ప్రత్యేక ఆకర్షణగా మారింది. హిందూ-ముస్లిం భాయి భాయి అనే సోదరభావాన్ని ఆచరణలో చూపించిన హుస్సేన్ తీరు అందరినీ ఆకట్టుకుంది. మతాలు మనుషులను విడదీయడానికి కాదని.. పరస్పర గౌరవం, విశ్వాసం, మానవత్వంతో ముందుకు సాగితే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. వేలంలో పాడుకున్న లడ్డూనూ తన చిన్ననాటి స్నేహితుడైన ఓ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్ గోపితో కలిసి ర్యాలీగా తన ఇంటికి తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గోదావరిలో గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**భద్రాచలం, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త)** భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తెలిపారు. మంగళవారం రాత్రి నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతోపాటు ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నిమజ్జన ఊరేగింపులో డీజేలు, బాణాసంచా కాల్చడం నిషేధమని స్పష్టం చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు అధికారుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జన కార్యక్రమం మతసామరస్యంతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సబ్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య, మత్స్య, ఇరిగేషన్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన యువతకు ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ



**భద్రాచలం, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త):** గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వనున్నట్లు పీవో బి. రాహుల్ తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 3 నుంచి 4 నెలల పాటు వివిధ ఉద్యోగ నైపుణ్య కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. భద్రాచలం, ఇల్లందు, అశ్వారావుపేట, ఖమ్మం ప్రాంతాల్లోని యూత్ ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, బ్యూటీ థెరపిస్ట్, కంప్యూటర్ హార్డ్‌వేర్ టెక్నీషియన్ కోర్సుల్లో శిక్షణ ఉంటుంది. అలాగే గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సులు నిర్వహించనున్నారు. మల్టీ స్కిల్ టెక్నీషియన్, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లోనూ అర్హులైన వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోర్సుల ఆధారంగా 18-35 ఏళ్ల మధ్య వయస్సు, 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్హతలు నిర్ణయించినట్లు వెల్లడించారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇస్తారు. ఆసక్తి, అర్హత ఉన్న గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీవో రాహుల్ కోరారు. మరిన్ని వివరాలకు 9347466615, 8106141505, 9866113645, 9059667710, 6305802724 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకుందాం

### మండపాల వద్ద విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టిపెట్టండి
### కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త)** సమాజంలో భక్తిభావంతో పాటు సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ అత్యంత ముఖ్యమని, ఇది మన అందరి బాధ్యతని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల్లో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని నిర్వాహకులకు, ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలుచోట్ల ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఎమ్మెల్యే కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల నిర్వహణ ద్వారా ప్రజల మధ్య సద్భావన వెల్లివిరుస్తుందని, సంస్కృతిని కాపాడుతూ సేవా దృక్పథంతో సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో యువత, ఉత్సవ కమిటీల చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. వర్షాల వల్ల విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు జరగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, నాయకులు పల్లపోతు సాయి, పొరెడ్డి శ్రీనివాసరెడ్డి, లగడపాటి రమేష్, సానబోయిన రాజు, కె యస్వంత్, ఆంటోని, దాసరి రామారావు, పొన్నం అజయ్, భరత్, జేమ్స్, స్టాలిన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతా ఏఐ మాయ..! మానవాళికి వరమా..? శాపమా..?

**హద్దులు దాటితే మానవ మనుగడకే ముప్పా?**

**వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధస్సు ..శృతి మించితే..మానవ మనుగడకు ముప్పు తప్పదా..**

**విచ్చలవిడిగా వాడకం..దారి తప్పితే వచ్చేది అనర్థమే..**

**భవిష్యత్తులో మానవుని ప్రభావం చేసే స్థాయికి ఏఐ...!**

**ఆరంభం బాగుంటుంది..అంతం ఎలా ఉంటుందో...!**






**ఏన్కూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

నిన్నటి వరకు ఏఐ అంటే..ఐటి కంపెనీలు..సాఫ్ట్వేర్ రంగం..మహానగరాలకు పరిమితమైన సాంకేతికత..కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.చేతిలో స్మార్ట్ ఫోన్ మంచి పాఠశాల తరగతి గది వరకు..రైతు పొలం నుంచి ఫోటో స్టూడియో వరకు..వైద్య రంగం నుంచి అంతరిక్ష పరిశోధనల వరకు "ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్" (ఏఐ) తన ప్రభావాన్ని విస్తరిస్తుంది.మనిషి ఆలోచనలను అనుకరిస్తూ..మనిషి చేసే అనేక పనులను క్షణాలలో పూర్తిచేస్తూ ఏఐ సాంకేతికత అద్భుతాలు సృష్టిస్తుంది.అదే సమయంలో..మనిషి సృష్టించిన సాంకేతికతే ఒకరోజు మనిషిని ప్రభావం చేసే స్థాయికి చేరితే పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్న ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారి తీస్తోంది.పల్లె గడప దాటిన ఏఐ.. చేతులోకి వచ్చిన కొత్త శక్తి..!ఏఐ ఇక నగరాల సాంకేతికత కాదు..గ్రామీణ ప్రాంతాలలోను దాని వినియోగం వేగంగా పెరుగుతుంది.రైతులు పంటలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి..విద్యార్థులకు చదువులకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేసుకోవడానికి..చిన్న వ్యాపారులు ప్రకటనలు రూపొందించుకోవడానికి..ఫోటోగ్రాఫర్ల డిజైన్..ఎడిటింగ్ వంటి పనులకు ఏఐ సాధనాలను వినియోగిస్తున్నారు.ఒకప్పుడు నిపుణులకే సాధ్యమైన అనేక పనులు..ఇప్పుడు సాధారణ స్మార్ట్ ఫోన్ తోనే సాధ్యమవుతున్నాయి.ఇది సాంకేతిక విప్లవమే అయినప్పటికీ..అవగాహన లేకుండా వినియోగిస్తే ఇదే సాంకేతికత ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందన్న ఆందోళన కూడా పెరుగుతుంది.వరమైతే అభివృద్ధి.. శాపం అయితే వినాశనం!..ఏఐని సక్రమంగా వినియోగిస్తే మానవ జీవితాన్ని మరింత సులభతరం చేయగలదు.వైద్య రంగంలో వ్యాధులను గుర్తించడంలో..వైద్యులకు సమాచార విశ్లేషణలో నవోయంవడుతోంది. వ్యవసాయంలో పంటలు..వాతావరణము.. చీడ పీడలపై సమాచారాన్ని విశ్లేషించేందుకు ఉపయోగపడుతుంది. విద్యారంగంలో విద్యార్థులకు వ్యక్తిగత అభ్యసన సహాయం అందిస్తోంది.పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది.వ్యాపార రంగంలో డేటా విశ్లేషణ..కస్టమర్ సేవలు..మార్కెట్లో ఉపయోగపడుతుంది.అంటే.. మనిషికి తోడుగా ఉంటే..ఏఐ ఒక అద్భుతమైన సాధనం.కానీ అదే ఏఐని విచ్చలవిడిగా..బాధ్యత లేకుండా ఉపయోగిస్తే..పరిస్థితులు ఆందోళనకరంగా మారే అవకాశం ఉంది.డిప్ ఫేక్ ల దెబ్బ.. నిజమేదో..అబద్ధమేదో తెలియని ఎర్రిస్థితి! ఏఐతో ఫోటోలు..వీడియోలు..ఆడియోలను అత్యంత నమ్మశకంగా మార్చే సామర్థం పెరుగుతుంది.ఒక వ్యక్తి మాట్లాడని మాటలను..మాట్లాడినట్లుగా చూపించడం..చేయని పనిని చేసినట్లుగా వీడియో రూపొందించడం..తప్పుడు సమాచారాన్ని నిజమని నమ్మించే ప్రయత్నాలు చేయడం..ఇవన్నీ సమాజంలో వ్యక్తిగత ప్రతిష్ట.నమ్మకం..భద్రతకు సవాళ్లుగా మారే..అవకాశం ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా విస్తరణతో తప్పుడు సమాచారం క్షణాలలో వేలాది మందికి చేరే పరిస్థితి ఉంది.ఏఐ పై అవగాహన లేనివారు నిజం..నకిలీ ఈ మధ్య తేడాలను గుర్తించడంలో ఇబ్బంది పడే ప్రమాదం ఉంది.ఉపాధిపై ఏఐ పంజా..యువత భవిష్యత్తు ఏమిటి?..ఏఐపై జరుగుతున్న అతిపెద్ద చర్చల్లో ఒకటి.ఉద్యోగాల భవిష్యత్తు..డేటా ఎంట్రీ..కంటెంట్ తయారీ..కస్టమర్ సపోర్టు..డిజైన్..ప్రోగ్రామింగ్..అనువాదం వంటి కొన్ని పనుల్లో ఏఐ సామర్థం పెరుగుతుంది.దీంతో కొన్ని రకాల ఉద్యోగాలలో మానవశ్రమకు డిమాండ్ తగ్గే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతుంది. అయితే మరోవైపు..కొత్త సాంకేతికత కొత్త ఉద్యోగాలను..కొత్త నైపుణ్యాలను కూడా సృష్టించగలదన్నఅభిప్రాయం ఉంది.అందుకే ప్రశ్న ఏఐ ఉద్యోగాలను తీసుకుంటుందా? అనేది మాత్రం కాదు..ఏఐతో కలిసి పనిచేయడానికి మన యువత ఎంత త్వరగా సిద్ధమవుతోంది? అనేదే అసలు ప్రశ్న. ఏఐపై అతిగా ఆధారపడితే..మనిషి ఆలోచనకు ఏ మవుతుంది? ప్రతి చిన్న ప్రశ్నకు ఏఐనే ఆశ్రయించడం..ప్రతి నిర్ణయానికి ఏఐ సలహా తీసుకోవడం..సృజనాత్మక ఆలోచనకు కూడా ఏఐపై ఆధారపడటం అలవాటుగా మారితే? మనిషి స్వతంత్రంగా ఆలోచించే సామర్థం..సమస్యలను పరిష్కరించే నైపుణ్యము..సృజనాత్మకత వంటి అంశాలపై దీర్ఘకాలిక ప్రభావం ఎలా ఉంటుందన్నది కూడా చర్చనీయాంశంగా మారుతుంది.సాంకేతికత మనిషి సామర్థ్యాన్ని పెంచాలి..మనిషి సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారకూడదు అన్నదే నిపుణుల ప్రధాన సూచన.భద్రతకు కొత్త సవాల్.. ఏఐ దుర్వినియోగమే అసలు భయం!ఏఐ అభివృద్ధితోపాటు..దాని దుర్వినియోగం కూడా పెద్ద సవాలుగా మారుతుంది.సైబర్ నేరాలు..నకిలీ సమాచార వ్యాప్తి..వ్యక్తిగత డేటా దుర్వినియోగం..డీప్ ఫేక్ లు..వంటి అంశాలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.సాంకేతికత ఎంత శక్తివంతంగా మారితే..దాని బాధ్యతగా ఉపయోగించవలసిన అవసరం కూడాఅంతే పెరుగుతుంది.ప్రపంచ దిగ్గజాల హెచ్చరికలు..ప్రమాద గంటి కలేనా? ఏఐ అభివృద్ధి వేగం పై ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ నిపుణులు..శాస్త్రవేత్తలు..పరిశ్రమ ప్రముఖులు పలు సందర్భాలలో ఆందోళనలు వ్యక్తం చేశారు. ఏఐ అభివృద్ధి వేగం కంటే..దాని భద్రత..నియంత్రణ..నైతిక వినియోగం కూడా అంతే ముఖ్యమని వారు చెబుతున్నారు. భవిష్యత్తులో మరింత శక్తివంతమైన ఏఐ వ్యవస్థలు అందుబాటులో వస్తే..వాటి సామర్థ్యాలను ఎలా నియంత్రించాలి? ఎవరు పర్యవేక్షించాలి? తప్పిదం జరిగితే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలకు ఇప్పటినుంచే సమాధానాలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నియంత్రణ అవసర మేనా?ఏఐ పూర్తిగా ఆపడం సాధ్యం కాదు..అవసరం కూడా కాదు..కానీ దాని వినియోగానికి స్పష్టమైన హద్దులు..బాధ్యతాయుతమైన నిబంధనలు అవసరం.డీప్ ఫేక్ ల నియంత్రణ..వ్యక్తిగత డేటా రక్షణ..సైబర్ భద్రత..పిల్లలు మరి యువతపై ప్రభావము..ఉద్యోగ రంగంలో మార్పులు వంటి అంశాలపై ప్రభుత్వాలు..సాంకేతిక సంస్థలు..విద్యా సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.అదే సమయంలో ప్రజల్లో కూడా ఏఐ అవగాహన..డిజిటల్ లిటరసీ..నకిలీ సమాచారాన్ని గుర్తించే సామర్థం పెంచాలి..ఆపాల్సింది ఏఐని కాదు..అదుపు లేని వినియోగాన్ని! ఏఐ మానవాళికి శత్రువు కాదు..అది ఒక సాంకేతిక సాధనం.తను ఎలా వినియోగిస్తామన్నదే దాని ఫలితాన్ని నిర్ణయిస్తుంది.వైద్యుడు చేతిలో ఉంటే..ప్రాణాలను కాపాడే సాధనం కావచ్చు.రైతు చేతిలో ఉంటే..వ్యవసాయానికి మార్గదర్శి కావచ్చు.విద్యార్థి చేతిలో ఉంటే..అభ్యాసానికి తోడ్పడవచ్చు.వ్యాపారి చేతిలో ఉంటే..అభివృద్ధికి బాటలు వేయవచ్చు.అదే సమయంలో..బాధ్యత లేకుండా ఉపయోగిస్తే..తప్పుడు సమాచారం..మోసాలు..గోపియత ఉల్లంఘనలు..సామాజిక గందరగోళం వంటి సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉంది.ఆరంభం అద్భుతం.. అంతం ఎలా? ఏఐ ప్రయాణం ఇప్పుడే మొదలైంది. భవిష్యత్తులో ఇది ఎక్కడికి చేరుతుందో కచ్చితంగా చెప్పడం కష్టం.కానీ ఒక విషయం మాత్రం స్పష్టం.."ఏఐ మనిషిని నడిపించకూడదు..మనిషి ఏఐని నడిపించాలి!" సాంకేతికత మనిషికి సేవకుడిగా ఉండాలి..యాజమానిగా కాదు..! ఏఐ అభివృద్ధికి అడ్డుకట్ట వేయడం కంటే..దానికి జ్ఞానం.. నైతికత..బాధ్యత..నియంత్రణ అనే నాలుగు గోడలు నిర్మించాల్సిన సమయం ఇది. ఏఐ మానవాళికి వరమవుతుందా..శాపం అవుతుందా అనేది ఏఐ నిర్ణయించకూడదు.దాన్ని ఉపయోగించే మనిషి నిర్ణయిస్తాడు.హద్దుల్లో ఉంటే..అభివృద్ధి కి ఆయుధం..హద్దులు దాటితే అనర్థానికి కారణం.ఏఐ యుగం వచ్చేసింది..ఇక మనిషి చేయాల్సింది ఒకటే..సాంకేతికతను భయపడటం కాదు..బాధ్యతగా నడిపించడం.

## వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలపై శిక్షణ

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :**

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికల తయారీలో భాగంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, వి.బి.జి. రాంజీ సిబ్బందికి బుధవారం గండుగులపల్లి రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రవీంద్రరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి అడిషనల్ డీఆర్డీఓ రవి, ఏపీడీ రమణ, విజయభాస్కర్రెడ్డి, ఈసీ రాజు హాజరయ్యారు. అడిషనల్ డీఆర్డీఓ రవి మాట్లాడుతూ వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో వి.బి.జి. రాంజీలో 375 రకాల పనులు ఉన్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాబోయే మూడేళ్లలో గ్రామపంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ప్రతి ( పంచాయతీలో సామాజిక చిత్రపటం, వనరుల చిత్రపటాలను గ్రామ ప్రజలు, సర్పంచులు రూపొందించాలన్నారు.

## కామేపల్లి లో వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

## జోరు వానలోనూ ఆనందోత్సాహంలో భక్తులు నృత్యాలు



**కామేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల వ్యాప్తంగా గణేష్ నిమజ్జన వేడుకలను బుధవారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులు వైభవంగా నిర్వహించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించి చివరి రోజు నిమజ్జనం వేడుకలు జరిపారు.గణనాథునికి పూజలు చేసి ప్రత్యేక వాహనాల ద్వారా గ్రామ పురవీధుల్లో మేళ్ల తాళాలు డప్పు వాయిద్యాలతో టపాసులు కాలుస్తూ జై





బోలో గణేష్ మహారాజ్ అంటూ నినాదాలు చేస్తూ శోభ యాత్ర నిర్వహించారు. జోరు వాన కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా ఆనందోత్సవంతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు.అనంతరం స్థానికవాగు, చెరువులలో బొజ్జ గణపయ్యను నిమజ్జనం చేశారు.నిమజ్జన వేడుకలలో నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, యువజనులు భారీగా పాల్గొన్నారు.కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ఎన్.సాగర్, కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్ సారధ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## బిఆర్ఎస్లో చేరిన రమేష్.

**గుండాల, సెప్టెంబర్,23 ప్రభాతవార్త :**

మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు సమక్షంలో తెలంగాణ జన సమితి (టీజేఎస్) మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్ బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గొల్లపల్లి రమేష్ కు బిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. రమేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాల్ని కూడా లెక్కచేయని కెసిఆర్ పై అనేక కుట్రలు, కుయుక్తులు పన్నుతూ అప్రతిష్ట పాలు చేసి జైలుకు పంపాలని చూస్తున్న తీరు చూసి చలించిపోయి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, కాంతారావు పై నిరాధారమైన ఆరోపణలతో అక్రమ కేసులు పెట్టారని సమన్వయంతో వారి కుట్రలను ఎదిరించి కడిగిన ముత్యం లెక్క ఆయన బయటికి వచ్చారని



అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి వెయ్యి రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఏమి చేయలేదని అన్నారు. ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనని డైవర్ట్ పాలిటిక్స్ ను ప్రయోగించి ప్రజల దృష్టి మరల్చాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు చాలా మేధావులని అన్ని గ్రహిస్తూనే ఉన్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఆయనతో పాటుగా తమ సొంత పార్టీ నుండి ఇతర పార్టీల నుండి సుమారుగా 30 కుటుంబాలు రేగా సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ రేగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, మండల నాయకులు మోకాళ్ళ వీరస్వామి, వట్టం రవి, గడ్డం వీరన్న, సయ్యద్ అజ్జు, గడ్డం రమేష్, నిట్ట రాములు, గంగాధరి నాగన్న, భూపెల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.